


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

కడప
జిల్లా వార్తలు
5
మంగళవారం 20 ఆగస్టు 2024



జడ్పీ పీఠంపై గురి..?

● చేజారకుండా జగన్ మంత్రాంగం
● 21న జగన్‌తో భేటీకి హాజరు కావాలని జడ్పీటీసీలకు సమాచారం
● వారిని తాడేపల్లెకు తరలించే బాధ్యత ఇన్‌చార్జిలకు అప్పగింత
● వైసీపీ కదలికలపై దృష్టిసారించిన టీడీపీ ● వేడెక్కిన జిల్లా రాజకీయాలు

జిల్లా రాజకీయాలను, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను ఎన్నడూ పట్టించుకోని జగన్‌కు వారిపై ఉన్నఫలంగా అభిమానం పుట్టుకొచ్చింది. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోవడం అనంతరం ఆ పార్టీకి చెందిన జడ్పీటీసీలు, ఎంపీపీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు రాష్ట్రవ్యాప్తంగా వైసీపీని వీడుతుండడంతో.. జగన్‌కు ఒక్కసారిగా వారు గుర్తుకు వచ్చారు. సొంత జిల్లా జడ్పీ పీఠం చేజారకుండా మంత్రాంగం చేస్తున్నారు. ఈనెల 21న తాడేపల్లెలో జగన్‌తో భేటీకి హాజరు కావాలని జడ్పీటీసీలకు అధిష్ఠానం నుంచి సమాచారం వచ్చింది. వారిని తాడేపల్లె ప్యాలెస్‌కు తీసుకొచ్చే బాధ్యతను ముఖ్యనేతలకు, నియోజక వర్గ ఇన్‌చార్జిలకు అప్పగించినట్లు తెలిసింది. మరోపక్క వైసీపీ కదలికలపై టీడీపీ దృష్టిసారించినట్టు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. జడ్పీ చైర్మన్ పీఠంపై గురి పెట్టినట్లు సమాచారం. సొంత జిల్లాలో జడ్పీని కోల్పోతే పరువు పోతుందని జడ్పీటీసీ సభ్యులతో జగన్ భేటీ అవుతున్నారని అంటున్నారు. దీంతో జిల్లాలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది.



కడప(రూరల్), ఆగస్టు 19: వైసీపీ ఆవిర్భావం నుంచి ఉమ్మడి కడప జిల్లా జగన్‌కు కంచుకోటగా ఉంది. సాధారణ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుస్తూ జడ్పీ, కార్పొరేషన్, మున్సిపాలిటీల పీఠాలను కైవసం చేసుకుంటూ వస్తున్నారు. అయితే 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా ఉమ్మడి కడప జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలకు గాను కేవలం 3 మాత్రమే వైసీపీ గెలుచుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 11 స్థానాలకే పరిమితమై ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోకుండా ఘోరంగా ఓటమిపాలైంది. జిల్లాలో ఇప్పటికే వైసీపీ బలం కోల్పోవడంతో ఆ పార్టీని కోలుకోకుండా మరింత దెబ్బతీయాలని టీడీపీ కూటమి పావులు కదుపుతోంది. సొంత జిల్లాలోని జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకుని వైసీపీ అధినేత జగన్‌ను దెబ్బకొట్టాలని టీడీపీ ప్రయత్నాలు చేస్తోందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీన్ని గ్రహించిన వైసీపీ ముఖ్యనేతలు జిల్లాలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలను జగన్‌కు వివరించినట్లు తెలిసింది. దీంతో జిల్లా పరిషత్‌తో పాటు, జిల్లాలోని ఏ ఒక్క మున్సిపాలిటీ చేజారకుండా జగన్, ఆ పార్టీ నాయకులు వ్యూహాలు పన్నుతున్నారు. వెరసి ఈనెల 21న తాడేపల్లెకు రావాల్సిందిగా ఆయా జడ్పీటీసీలకు సమాచారం అందించారు. వారితో జగన్ నేరుగా సమావేశం కానున్నారు. పార్టీలో కొనసాగాలని మీ రాజకీయ భవిష్యత్తుకు తాను అన్నివిధాలుగా అండగా ఉంటానని వారికి భరోసా ఇవ్వనున్నారని సమాచారం. ఇప్పటికే కొందరు జడ్పీటీసీ సభ్యులు టీడీపీకి టచ్‌లో ఉన్నారన్న ప్రచారంతో జగన్ వ్యక్తిగతంగా వారితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే పలువురు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ కూటమిలో చేరుతున్నారు. విశాఖపట్నం, పుంగనూరు తదితర మున్సిపాలిటీలను టీడీపీ కైవశం చేసుకుంది.

అసంతృప్తిలో జడ్పీటీసీ సభ్యులు

2021 సెప్టెంబర్‌లో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో అప్పటి వైసీపీ పెద్దలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఉమ్మడి కడప జిల్లాలోని 50 జడ్పీటీసీ స్థానాలలో 38 వాటిని ఏకగ్రీవం చేసుకున్నారు. మిగిలిన 12 స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా గోపవరం జడ్పీటీసీ స్థానాన్ని టీడీపీ, ఇతర 11 స్థానాలు వైసీపీ ఖాతాలోకి వెళ్లాయి. దీంతో 2021 సెప్టెంబర్ 25న జడ్పీ చైర్మన్‌గా ఆకేపాటి అమరనాథరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి జడ్పీటీసీ సభ్యులు ఉత్సవ విగ్రహాల్లాగా మారారు. వైసీపీ అధికారంలో ఉన్నన్నాళ్లు వారి ప్రాంతంలో ఒక్క అభివృద్ధి పనీ చేయలేకపోయారు. పైగా వారిని వైసీపీ పెద్దలెవరూ పట్టించుకోకపోవడంతో అసంతృప్తితో రగులుతున్నారు. ఇలాంటి తరుణంలో వైసీపీ ఘోరంగా ఓడిపోయి టీడీపీ ఘనవిజయం సాధించి అధికారంలోకి రావడంతో.. అసంతృప్త జడ్పీటీసీలు వైసీపీని వీడేందుకు సిద్ధమయ్యారు.

జడ్పీ చైర్మన్ పీఠంపై టీడీపీ కూటమి గురి

వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లాలోని జడ్పీ చైర్మన్ పీఠంపై టీడీపీ కూటమి గురిపెట్టినట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న ఆకేపాటి అమరనాథరెడ్డి రాజంపేట ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన జడ్పీ చైర్మన్ పదవితో పాటు ఒంటిమిట్ట జడ్పీటీసీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రస్తుతం జడ్పీ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్‌గా ప్రొద్దుటూరు జడ్పీటీసీ సభ్యురాలు జె. శారద కొనసాగుతున్నారు. జిల్లాలో 50 మంది జడ్పీటీసీ సభ్యులు ఉండగా వైసీపీ 49, టీడీపీ ఒక్క స్థానాన్ని గెలుచుకున్నాయి. ఇటీవల వైసీపీకి చెందిన ఐదుగురు జడ్పీటీసీ సభ్యులు టీడీపీ కూటమిలో చేరారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానానికి ఆకేపాటి రాజీనామా చేయగా పులివెందుల జడ్పీటీసీ సభ్యుడు మహేశ్వర్‌రెడ్డి మృతిచెందారు. ఈ రెండు స్థానాలను పక్కన పెడితే ప్రస్తుతం వైసీపీకి 42, టీడీపీకి ఆరుగురు జడ్పీటీసీలు ఉన్నారు. మరో 16 మంది జడ్పీటీసీ సభ్యులు జంప్ అయితే జడ్పీ పీఠం వైసీపీ నుంచి చేజారిపోతుంది. ఇప్పటికే టీడీపీ కూటమి ఆపరేషన్ ఆకర్ష్‌ని స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఉలిక్కిపడ్డ వైసీపీ అధిష్ఠానం కడప కంచుకోటను నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది.

శాఖల పని తీరుపై
చర్చ సాగేనా..?

● ప్రజా సమస్యలకు పరిష్కారం చూపేనా..?
● నేడు జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం

కడప(రూరల్), ఆగస్టు 19: జడ్పీ స్థాయి సంఘాల సమావేశాన్ని మంగళవారం జడ్పీ సమావేశ హాలులో నిర్వహిస్తున్నారు. 2021 నుంచి ఇప్పటికి అనేక సార్లు సమావేశాలు నిర్వహించినప్పటికీ ఏనాడూ ఆయా శాఖల పనితీరుపై పూర్తిగా అర్థవంతమైన చర్చ సాగలేదు. ప్రజల సమస్యలకు పరిష్కారం దొరకలేదు. ఆయా కమిటీల చైర్మన్లు, సభ్యులు అడపాదడపా ప్రశ్నలతోనే సరిపుచ్చుతున్నారు. సమావేశానికి అయ్యే ఖర్చులు మాత్రం తడిపి మోపెడవుతున్నాయి. దీంతో టీడీపీ కొలువుదీరాక నిర్వహిస్తున్న మొట్టమొదటి జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం కావడంతో ప్రజలు దీనిపై ఆశలు పెట్టుకున్నారు.

ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవకపోడంతో ఖరీఫ్ కష్టాల కడలిలో రైతులు ఎదురీదుతున్నారు. వ్యవసాయం పూర్తిస్థాయిలో దెబ్బ తింది. బ్యాంకుల ద్వారా రైతులకు అందాల్సిన రుణాల మంజూరులో జాప్యం జరుగుతోంది. కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతినడంతో వాటి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు హల్‌చల్ చేస్తున్నాయి. గ్రామీణ రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయి. జిల్లాలోని అయా గ్రామాలలో కనీస శుభ్రత కనిపించడంలేదు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన వైద్యసేవలు సక్రమంగా అందడంలేదు. పీహెచ్‌సీ కేంద్రాలలో మౌలిక వసతుల లేమి, సిబ్బంది కొరత వేధిస్తోంది. విషజ్వరాలతో పల్లె ప్రజలు అల్లాడుతున్నారు. గ్రామీణ మంచినీటి సరఫరా పథకం నత్తనడకన సాగుతోంది. జిల్లాలోని వసతి గృహాల పనితీరు సక్రమంగా లేదు. తాగునీరు, ఇతర మౌలిక వసతుల లేమితో విద్యార్థులు అల్లాడుతున్నారు. పలు అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. వీటిలో మౌలిక సదుపాయాలైన తాగునీరు, మరుగుదొడ్లు ఇతరత్రా సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. జిల్లాలో గ్రావెల్ తవ్వకాలు అడ్డుఅదుపు లేకుండా సాగుతున్నాయి. మట్టి మాఫియా తెగబడుతోంది. వీటన్నింటిపై సమీక్ష నిర్వహించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉంది. కానీ ఈ దిశగా స్టాండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించకుండా మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. మంగళవారమైనా పూర్తి స్థాయిలో నిర్వహించి ప్రజల సమస్యలపై చర్చించి తగు పరిష్కారం చూపుతారని ప్రజలు భావిస్తున్నారు.



రాయితీతో
సోలార్ రూఫ్ టాప్



మాట్లాడుతున్న ఎస్ఈ రమణ

కడప (నాగరాజుపేట), ఆగస్టు 19: ఇళ్లకు వచ్చే విద్యుత్ బిల్లులు తగ్గించుకునేందుకు రాయితీతో ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాలని ఉమ్మడి కడప జిల్లా విద్యుత్‌శాఖ అధికారి, సూపరింటెండెంట్ ఇంజనీరు ఎస్.రమణ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని అధికారులు, సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేసే వెండర్స్‌తో విద్యుత్ భవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు ఆంక్షలను పరిమితం చేయాలని ఆదేశించారు. 1 కిలో వాట్ సోలార్ రూఫ్‌టాప్‌కు అయ్యే ఖర్చు రూ.70వేలు, 2 కిలో వాట్స్‌కు అయ్యే ఖర్చు రూ.1.40లక్షలు, 3కిలో వాట్స్‌కు అయ్యే ఖర్చు రూ.2.10లక్షలని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఒక కిలో సామర్థ్యానికి రూ.30వేలు, రెండుకిలో వాట్స్‌కు రూ.60వేలు, మూడు కిలో వాట్స్‌కు రూ.78వేల చొప్పున ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. రాయితీ పోను మిగిలిన మొత్తానికి తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు అందిస్తాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే విధంగా ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంటు ఇంజనీర్లు, వెండర్లు పాల్గొన్నారు.

వైభవంగా కోదండరాముడి కల్యాణం



ఒంటిమిట్ట, ఆగస్టు 19: కోదండరామాలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ మండపం వద్ద నుంచి కల్యాణతంతును ప్రారంభించారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోప వితరణను శాస్త్రోక్తంగా నిర్వహించి అనంతరం మాంగళ్యధారణను వేదపండితులు వైష్ణవ సంప్రదాయంలో సీతమ్మతల్లికి సమర్పించారు. తలంబ్రాలు, పూలచెండ్ల మార్పిడి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై తిలకించారు. కార్యక్రమంలో టీటీడీ ఇన్‌స్పెక్టర్ నవీన్, టీటీడీ అర్చకులు పవన్‌కుమార్, శ్రావణ్‌కుమార్, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

23న ఉప ముఖ్యమంత్రి
పవన్‌కళ్యాణ్ రాక

● పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి
● మోడల్ పంచాయతీగా మైసూరివారిపల్లె
● అన్నమయ్య కలెక్టర్ చామకూరి శ్రీధర్



తమ సమస్యలను కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు వివరిస్తున్న మైసూరివారిపల్లె ప్రజలు

రైల్వేకోడూరు, ఆగస్టు 19: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఈనెల 23వ తేదీ రైల్వేకోడూరుకు వస్తున్నారని, పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి రైల్వేకోడూరు మండలంలోని మైసూరివారిపల్లెలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ మైసూరివారిపల్లెలో నిర్వహించే గ్రామసభకు పవన్‌కళ్యాణ్ హాజరవుతారన్నారు. అధికారుల కు కేటాయించిన విధులు ప్రత్యేక శ్రద్ధతో జాగ్రత్తగా నిర్వహించి గ్రామ సభను విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి పథకానికి సంబంధించిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీల ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనులు, ప్రాజెక్టుల ఆమోదం కోసం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మైసూరివారిపల్లె గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, ఇందుకు గ్రామ ప్రజలు సహకరించాలన్నారు. మైసూరివారిపల్లెలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, మైసూరివారిపల్లె సర్పంచ్ సంయుక్త, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ నిధియాదేవి, డీపీవో ధనలక్ష్మీ, తహసీల్దార్లు, ఏపీ ఎస్పీడీసీఎల్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

మైసూరివారిపల్లెలో నిర్వహించనున్న గ్రామసభకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వస్తున్న సందర్భంగా సోమవారం హెలిప్యాడ్‌ను రాజంపేట సబ్ కలెక్టర్ నిధియాదేవి పరిశీలించారు. మైసూరివారిపల్లె సర్పంచ్ సంయుక్త, జనసేన నాయకులతో ఆమె చర్చించారు. ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

ఆర్‌ఆర్-5 పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్

ఓబులవారిపల్లె, ఆగస్టు 19: ఏపీఎండీసీ డేంజర్‌జోన్ గ్రామాల తరలింపునకు సంబంధించిన ఆర్‌ఆర్-5 లేఅవుట్‌ను సోమవారం కలెక్టర్ చామకూరి శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లేఅవుట్‌కు సంబంధించిన మ్యాప్‌ను ఏపీఎండీసీ అధికారులు, రెవెన్యూ అధికారులు కలెక్టర్‌కు అందించారు. అభివృద్ధి పనులకు సంబంధించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్‌కలెక్టర్ నిధియాదేవి తెలియజేశారు. అలాగే లేఅవుట్‌కు సంబంధించిన మరికొన్ని అవసరాలు, సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కోరగా ఏర్పాటు చేస్తామని సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి పనులకు సహకరించాలని నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి కోరగా అభివృద్ధి పనులకు ప్రభుత్వ నిర్దేశాల మేరకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ పీర్‌మున్ని, ఆర్‌ఐ రామ్మోహన్, ఏపీఎండీసీ సీపీవో సుదర్శన్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ లోతేటి శివశంకర్



సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

● కలెక్టర్ లోతేటి శివశంకర్

కడప(కలెక్టరేట్), ఆగస్టు 19: అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ లోతేటి శివశంకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక హాల్లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్డీయే పీడీ ఆనంద నాయక్, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మితో కలసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. కాగా.. సోమవారం ఉదయం 9-30 గంటల నుంచి 10-30 గంటల వరకు జాయింట్ కలెక్టర్ నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి మొత్తం 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలను విన్నవించారు. ఫిర్యాదులకు సంబంధించిన శాఖల అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రేపు డయల్ యువర్ ఆర్‌ఎం

కడప (మారుతీనగర్), ఆగస్టు 19: ఆర్టీసీకి సంబంధించి ఏదైనా సమస్యల పరిష్కారం కోసం 21వ తేదీ బుధవారం సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు కడప ఆర్టీసీ రీజనల్ మేనేజరు కార్యాలయంలో డయల్ యువర్ ఆర్‌ఎం కార్యక్రమం జరగనుంది. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే 9959225848 నెంబరుకు డయల్ చేయాలని ఆర్‌ఎం పి.గోపాల్‌రెడ్డి తెలిపారు.

ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలి

● ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

కడప (క్రైం), ఆగస్టు 19: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ లోసారి సుధాకర్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో అదనపు ఎస్పీ జి.వెంకటరాముడు పాల్గొన్నారు.



ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు

పులివెందుల మార్కెట్‌యార్డులో
బ్రోకర్ల ఇష్టారాజ్యం

● అంతా ఒక్కటై.. రైతులను ముంచుతున్నారు ● చీనీ రైతుల గగ్గోలు

పులివెందుల మార్కెట్ యార్డులో సాగుతున్న దందా అంతాఇంతా కాదు. అంతా సిండికేట్ అయి బ్రోకర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పేరుకు సూటు లేదనేదే కానీ ఇక్కడ నిలువుదోపిడీ సాగుతోంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పులివెందుల, ఆగస్టు 19: పులివెందుల మార్కెట్ యార్డులో చీనీకాయల వ్యాపారంలో బ్రోకర్లు చెప్పిందే ధర. గ్రేడ్-1 రకం చీనీ కాయలు మార్కెట్‌కు తెచ్చినా కన్నీళ్లే మిగులుతున్నాయని రైతులు వాపోతున్నారు. కొన్ని రోజులుగా మార్కెట్ యార్డులో టన్ను చీనీకాయలు రూ.20వేల లోపు పోతోందని రైతులు అంటున్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు ఏదో చేస్తామని, సూటులేని వ్యాపారం సాగిస్తామని గొప్పలు చెప్పి పులివెందుల మార్కెట్ యార్డులో చీనీకాయల వ్యాపారం ప్రారంభించింది. ఆ వ్యాపారం బ్రోకర్లకు, మార్కెట్ యార్డుకు కాసులు కురిపిస్తున్నాయని దీని ద్వారా తమకు లాభం చేకూరకపోగా నష్టపోతున్నామని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి మార్కెట్ యార్డులో సాగుతున్న చీనీ వ్యాపారాన్ని పరిశీలించారు. ఆయన పరిశీలనకు రావడంతో టన్ను చీనీ కాయలు మొదటి రకం రూ.17వేలు, రూ.18వేలు వేలం సాగిస్తూ వచ్చిన వారు అదే చీనీ కాయలను రూ.20వేల నుంచి రూ.22 వేలకు పాడారు. ఈరోజు తెచ్చిన మొదటి రకం చీనీ కాయల కంటే మూడురోజుల క్రితం వచ్చిన చీనీకాయలు మరింత నాణ్యతగా ఉన్నా టన్ను రూ.17వేలే పాట పాడారని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

పులివెందుల మార్కెట్ యార్డులో పది దుకాణాలు ఉన్నాయి. ఒకటో నెంబర్ దుకాణం నుంచి వేలం ప్రారంభించి రోజుకో దుకాణం వద్ద వేలం కొనసాగిస్తారు. 5వ నెంబర్ దుకాణం వరకు కొంత మేర వ్యాపారులు పోటీపడి పాట పాడతారు. ఆ తర్వాత దుకాణాల వద్ద వేలం సాగుతున్న సమయంలో పట్టుమని పది మంది కూడా పాల్గొనరు. 6వ నెంబర్ నుంచి 10వ నెంబర్ దుకాణంవైపు వెళ్లేకొద్దీ వ్యాపారుల సంఖ్య క్రమంగా తగ్గిపోతూ వస్తుంది. దీనితో రైతు తన చీనీకాయలు కొంటారో లేదో అనే భయాందోళనకు గురయ్యేలా ఇక్కడి వ్యాపారులు చేస్తారు. చివరకు మొదటి రకం చీనీ కాయలను తక్కువ ధరకు పాడినా రైతు హమ్మయ్య అనుకునేలా చేస్తున్నారు. ఆంధ్రజ్యోతిలో పలుమార్లు చీనీరైతులను వ్యాపారులు నిలువునా ముంచుతున్నారని కథనాలు వచ్చాయి. దీనితో పలువురు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం మార్కెట్ యార్డులో సాగుతున్న వ్యాపారాన్ని చూసి ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే వ్యాపారాన్ని ఇక్కడ లేకుండా చేస్తామని హెచ్చరించారు. వేలంలో రైతుల వద్ద చీనీకాయలు కొంటే 24 గంటల్లో డబ్బులు చెల్లించాల్సి ఉంది. అతి తక్కువ ధరకు చీనీకాయలు కొంటున్నా 10 నుంచి 15రోజుల పాటు డబ్బులు చెల్లించకుండా ఏడిపిస్తున్నారని బాధిత రైతులు పేర్కొంటున్నారు. అనంతపురం జిల్లా ముదిగుబ్బకు చెందిన ఓ రైతు 11 రోజుల క్రితం తెచ్చిన 3 టన్నుల చీనీకాయలను టన్ను రూ.13వేలతో వేలంలో దక్కించుకున్నారు. ఇప్పటికీ ఆ డబ్బులు ఇవ్వలేదు. లింగాల మండలం ఇప్పట్లకు చెందిన చీనీరైతు సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. పులివెందుల మార్కెట్ యార్డులో చీనీ కాయల వ్యాపారం ప్రారంభించినప్పటి నుంచి తోటల వద్దకు వ్యాపారులు రావడం లేదని అన్నారు. తన ఐదు ఎకరాల తోట నుంచి మరో వారం రోజుల్లో మార్కెట్‌కు చీనీకాయలు తరలించాల్సి ఉందని, కానీ ఇక్కడ వ్యాపారం చూస్తే ఏం చేయాలో అంతుబట్టడం లేదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిదులు జోక్యం చేసుకుని పులివెందుల మార్కెట్ యార్డులో చీనీరైతులకు న్యాయం జరిగేలా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.



పులివెందుల మార్కెట్ యార్డు వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

● ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

పులివెందుల ప్రాంత చీనీ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చీనీ రైతులు నష్టపోకుండా కృషిచేస్తామని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ యార్డులోని చీనీకాయల వేలం పాటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యాపారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు పులివెందుల మార్కెట్ యార్డులో మండీలను ఏర్పాటు చేశారన్నారు. అయితే ఇక్కడ వ్యాపారులు సిండికేట్ అయి రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఇతర జిల్లాలకు చెందిన వ్యాపారులు వేలం పాటలో పాల్గొనకుండా భయం పుట్టిస్తున్నారన్నారు. సోమవారం జరిగిన వేలంలో టన్ను చీనీకాయలు రూ.22వేలు పలికితే, ఇవే కాయలు నిన్నటి వరకు రూ.15వేలే పలికాయని రైతులు తెలిపారన్నారు. అంటే ఇక్కడ పెద్దఎత్తున సిండికేట్ జరుగుతోందన్నారు. ఇలాంటి వాటిని ప్రభుత్వం సహించదని, మార్కెట్ యార్డు సిబ్బంది రైతులకు న్యాయం జరిగేలా చూడాలని లేకుంటే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ పోటీని పెంపొందించేందుకు మరింత మంది వ్యాపారులను రప్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో చర్చించి చీనీ రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

శివుడికే.. శఠగోపం?!

- రూ. కోట్ల విలువైన ఆస్తులపై కబ్జాదారుల కన్ను..
- అభిషేకాల టిక్కెట్లలో గోల్‌మాల్
- 50 ఏళ్లుగా వేలానికి నోచుకోని దుకాణాల గదులు
- దేవదాయ శాఖ అధికారుల తీరుపై భక్తుల ఆగ్రహం


మట్లిరాజుల కాలంలో నిర్మించిన భుజంగేశ్వరాలయం

రైల్వేకోడూరు, ఆగస్టు 19: వైసీపీ ఐదేళ్ల పాలనలో శివుడినీ వద లేదు. హుండీలోని కానుకలు, అభిషేకం టికెట్ల నుంచీ, భూముల కబ్జాలు, ఆస్తుల వేలం వరకూ అన్ని అంశాల్లో అవినీతి వేళ్లూనుకుంది. ఆలయ ఆస్తులను అభివృద్ధి చేయడంతోపాటు రక్షణ కల్పించాల్సిన అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తుండడంతో దాతలే అభివృద్ధి పనులకు పూనుకుంటు న్నారు.

రైల్వే కోడూరు పట్టణ నడిబొడ్డున ఉన్న భుజంగేశ్వరస్వామి ఆలయానికి 125 ఏళ్ల చరిత్ర ఉంది. మట్లి రాజుల కాలంలో 50 సెంట్ల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని నిర్మించారు. ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి రోజున మట్లి రాజులు బోనాలు తీసుకుని వచ్చి స్వామికి సమర్పించి పూజలు చేసే వారని తెలుస్తోంది. కార్తీక మాసం, మహా శివరాత్రి, పౌర్ణమిలతో పాటు ప్రతిరోజూ స్వామి వారికి అభిషేకాలు నిర్వహిస్తారు. కాలక్రమంలో ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. ప్రస్తుతం ఆలయానికి ఉత్తర వైపు ఉన్న ప్రహరీ శిథిలావస్థకు చేరుకుంది. దాతలే శివాలయాన్ని అభివృద్ధి చేస్తున్నారే తప్ప దేవ దాయ శాఖ చేసిందేమీ లేదని భక్తులు ఆరోపిస్తున్నారు.

తూతూ మంత్రంగా విచారణ

ఐదేళ్ల వైసీపీ పాలనలో అభిషేకాల టిక్కెట్లలో గోల్‌మాల్, అర్చకుల వేతనాలు పెంపు పేరుతో ఓ వైసీపీ నేత రూ.20 వేలు లంచం తీసుకున్నట్లు ఆరోపణలు రావడంతో గత నెలలో దేవదాయ శాఖ జిల్లా అధికారులు విచారణ చేసినా అది తూతూ మంత్రంగా జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆలయానికి ఏడాదికి రూ.10 లక్షలు ఆదాయం ఉంటుందని అంచనా.. అయితే, రికార్డులు తారుమారు చేస్తున్నారనే ఆరోపణలు రావడంతో ఈ విషయంపై కూడా విచారణ చేశారు. ఆలయానికి సర్వే నెంబరు 719/1 లో రూ.10 కోట్లు విలువ చేసే 1.7 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిపై గతంలో కొందరు కన్నేశారు. పాత రికార్డులు చూపి సొంతం చేసుకోవాలని చూశారు. అయితే, స్థానికులు అడ్డుప డడంతో ఆ ప్రయత్నం ఆగిపోయింది. ఈ భూమిని దేవదాయ శాఖ అధికారులు వేలం వేసి కౌలుకు ఇచ్చేవారు. కొంతకాలంగా కౌలు వేలం నిర్వహించకపోవడంతో అది నిరుపయోగంగా మిగిలింది. ప్రధాన దారిలోని రూ. 3 కోట్ల విలువ చేసే 4 సెంట్ల స్థలం కబ్జాకు గురైంది. పాతబజారు వీధిలో రూ. 80 లక్షలు విలువ చేసే ఇంటి స్థలం ఉంది. ఆలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ స్థలం కూడా నిరుపయోగంగా మారింది. కాగా, కబ్జాల్లో ఉన్న ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మాజీ ఛైర్మన్ ఉంగరాల నాగేంద్రరావు కోర్టుకు వెళ్లారు. అయినా అధికారులు పట్టించుకోలేదు.

ఆలయ ఆదాయానికి గండి

ఇక ఆలయం ముందు భాగంలో ఉన్న 16 దుకాణాలకు 50 ఏళ్లుగా వేలం నిర్వహించడం లేదు. ఈ గదులకు సంబంధించి రికార్డుల్లో ఒకరి పేరు నమోదై ఉండగా, వాటిలో మరొకరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే హుండీలోని కానుకల. లెక్కింపులో కూడా గోల్‌మాల్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల అధికారులు ఆలయాన్ని సంద ర్శించినప్పుడు ఆలయానికి సంబంధించిన గదులను వేలం వేయిం చాలని, ఆలయ రికార్డులు బహిరంగ పరచాలని, కబ్జాల్లో ఉన్న స్థలా లను స్వాధీనం చేసుకోవాలని, 1.7 ఎకరాల స్థలంలో కల్యాణ మండ పాన్ని నిర్మించాలని భక్తులు డిమాండ్ చేశారు.


నిరుపయోగంగా ఉన్న ఆలయ భూమి


ఆలయం ముందు భాగంలో ఉన్న దుకాణాల గదులు

ఆలయ రికార్డులు పరిశీలించాం

అభిషేకాల టిక్కెట్ల వ్యవహారం తదితర విషయాలపై విచారణ చేశా. ఆలయ రికార్డులు పరిశీలించాం. కబ్జాల్లో ఉన్న స్థలాలను సర్వే చేసి అప్పగించాలని రెవెన్యూ శాఖ అధికారులను కోరాం. గదుల వేలం నిర్వహిస్తాం. ఆలయ వ్యవహారాల్లో ఎలాంటి గోల్ మాల్ వ్యవహారాలు జరగలేదు. రికార్డులు సక్రమంగా ఉన్నాయి.

\- విశ్వనాథ్, అసిస్టెంట్ కమిషనర్, దేవదాయ శాఖ

ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపాలి : కలెక్టర్


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వో.

రాయచోటి(కలెక్టరేట్), ఆగస్టు 12: ప్రజా సమస్యలపై శ్రద్ధతో అర్జీలను పరిష్కరించాలని కలె క్టర్ శ్రీధర్ చామకూరి అధికారు లను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. ప్రతి అర్జీని వెంటనే పరిష్కరించాలన్నారు. మండల, డివిజన్ స్థాయిలో నిర్వ హించే గ్రీవెన్స్‌లో ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజల నుంచి అందిన అర్జీ లపై పూర్తి అవగాహన చేసుకుని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదర్శరాజేంద్రన్, డీఆర్ఓ సత్యనారాయణ, ఎస్ డీసీ వెంకటసుబ్బయ్య, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

నవోదయ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి(కలెక్టరేట్), ఆగస్టు 19: మదనపల్లిలోని జవహర్ నవోదయ విద్యాల యం లో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశం కోరు విద్యార్థులనుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 16 లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, 2025 జనవరి 18న ప్రవేశ పరీక్ష ఉంటుందని అందులో పేర్కొన్నారు. .మరిన్ని వివరాలకు జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ సెల్ నెంబర్:8247702733 ని సంప్రదించాలని తెలిపారు.

ఫొటోగ్రఫీ శాఖను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం


ఫొటోలను పరిశీలిస్తున్న వీసీ ప్రొఫెసరు విశ్వనాథకుమార్

కడప (ఎడ్యుకేషన్), ఆగస్టు 19 : యూనివర్సిటీలోని ఫొటోగ్రఫీ శాఖను దేశం లోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని వైస్ చాన్సలర్ ప్రొఫెసరు విశ్వనాథకుమార్ అన్నారు. సోమవారం కడప నగరం డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ యూనివర్సిటీలో ఫొటోగ్రఫీ శాఖ ఆధ్వ ర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ డే నిర్వహిం చారు. ఈ సందర్భంగా వీసీ, ఇన్‌చార్జ్ రిజి స్ట్రారు ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం విద్యార్థులు తీసిన చిత్రాల నుంచి అత్యుత్తమమైన వాటిని ఎంపిక చేసి బహుమతులు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చారిత్రక వాస్తవాలను, అనుభూతులను అందించే ఫొటోగ్రఫీ మానవాళికి ఒక వరమన్నారు. ఫొటోగ్రఫీ మన జీవితంలో విడదీయరాని భాగమన్నారు. సెల్ఫీల నుంచి యుద్ధాలు, మానవ హక్కుల ఉల్లంఘనలను డాక్యుమెంటు చేయడం వరకూ వివిధ మార్గాల్లో ఈ మాధ్యమాన్ని ఉపయోగిస్తున్నారనాన్రు. రిజిస్ట్రారు రాజేశ్‌కుమార్‌రెడ్డి మాట్లా డుతూ ఫొటోగ్రఫీ అనేది కళ, క్రాఫ్ట్, సైన్స్, చరిత్ర అన్నారు. కార్యక్రమంలో డిపార్ట్ మెంటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లలో లావాదేవీలు నిర్వహిస్తే చర్యలు

ఎర్రగుంట్ల, ఆగస్టు 19: అక్రమ లేఅవుట్లలో లావాదేవీలు నిర్వహిస్తే చర్యలు తప్పవని నగర పంచాయతీ కమిషనర్ రామకృష్ణయ్య ఒక ప్రకటనలో హెచ్చరించారు. కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆదేశాల మేరకు ఎర్రగుంట్ల నగర పంచాయతీలో వేసిన పలు లే అవుట్లను ఎర్రగుంట్ల నగర పంచాయతీ అధికారులు 'అక్రమమైనవిగా గుర్తించి హెచ్చరికలు జారీ చేశారు . పంచాయతీ పరిధిలోని 720పి, 719పి, 711, 712, 714, 734పి, 732పి, 649పి, 631/1, 631/2, 630పి, 622పి, 623, 151-3, 292-3, 318/1ఏ, 319/1, 126పి, 127పి, 299/1, 300/2, 301/1ఏ, 302, 149/1, 63/ఏ, 64/ఏ, 56, 68ఏ, 69ఏ(పి), 297-ఏ, 344/1ఏ, 337(పి), 164, 189పి, 338-(1,2,3,4), 634, 735(పి), 736(పి) సర్వే నెంబర్లలో వేసిన లేఅవుట్స్‌ను అక్రమ లే అవుట్స్‌గా గుర్తించి వీటిలో ఇకపై ఎలాంటి లావాదేవీలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. పైన తెలిపిన సర్వేనెంబర్లలో ప్లాట్లు, స్థలము కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమన్నారు. ఈ స్థలాలను రిజిస్ట్రేషన్ చేయడం సాధ్యం కాదన్నారు.భవనిర్మాణ అనుమతులు మంజూరు చేయరన్నారు.

వామికొండ, సర్వరాయసాగర్‌కు నీరు విడుదల


నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే చైతన్యరెడ్డి, భూపేష్‌రెడ్డి,

ముద్దనూరు, ఆగస్టు 19: మండలపరిధి శెట్టివారిపల్లె సమీపం లోని గాలేరు-నగరి కాలువ హెడ్ రెగ్యులేటర్ నుంచి వామికొండ, సర్వరాయసాగర్ జలాశ యాలకు సోమవారం కృష్ణా జలాలు విడుదల చేశారు. జమ్మలమడుగు ని యోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి భూపేష్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డిలు హెడ్ రెగ్యులేటర్ వద్ద స్విచ్‌ఆన్ చేసి గండికోట ప్రాజెక్టు నుంచి 500 క్యూసెక్కుల నీటిని కాలువ ద్వారా విడుదల చేశారు. జంబాపురం రమణారెడ్డి, పుత్తా లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

సుండుపల్లె, ఆగస్టు 19: తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి బంగారం, వెండి అపహరించుకు వెళ్లినట్లు రాయచోటి రూరల్ సీఐ తులసీరాం తెలిపారు. మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు వెనుక నివసించే నాగేంద్ర శుక్రవారం రాత్రి ఇంటి తలుపులకు తాళం వేసి గ్యారంపల్లికి వెళ్లాడు. సోమవారం తిరిగి వచ్చేసరికి తలుపులు తెరచి ఉండడం కనిపించింది. దీంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సాయంతో సాక్ష్యాధారాలు సేకరించడంతోపాటు, సమీపంలో ఉన్న సీసీ కెమెరాను పరిశీలించామన్నారు. ఈ 25 గ్రాములు బంగారం, వెండి దీపాలు అపహణకు గురైనట్లు కుటుంబీకులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. చిన్నమండెం సీఐ సుధాకర్, సుండు పల్లె పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి


రమేశ్‌నాయక్ మృతదేహం

కడప (క్రైం), ఆగస్టు 19 : అనుమానాస్పదస్థితిలో ఓ యువకుడు మృతి చెందినట్లు రిమ్స్ సీఐ సీతారామిరెడ్డి తెలిపారు. రామకృష్ణనగర్‌కు చెందిన రమేశ్‌నాయక్ (35) బేల్దారి పని చేస్తుంటాడు. ఇతనికి మద్యం సేవించే అలవాటు ఉంది. ఆదివారం రాత్రి రాజంపేట రింగురోడ్డు సర్కిల్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో అతని మృతదేహం లభ్యమైంది. ఒంటిపై ఎలాంటి గాయాలు లేకపోవడంతో, మద్యం మత్తులో అక్కడికి వచ్చి మృతి చెందాడా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే విషయం పూర్తి స్థాయిలో విచారిస్తున్నట్లు తెలి పారు. మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించి, మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

మహిళ మరణానంతర నేత్ర దానం


లావణ్య(ఫైల్)

ప్రొద్దుటూరు, ఆగస్టు 19 : పట్టణం లోని రామేశ్వరం ప్రాంతానికి చెంది న స్నేహ సేవా సమితి అధ్యక్షుడు మధు భార్య లావణ్య సోమవారం తెల్లవారు జామున గుండెపోటుతో మరణించా రు. దీంతో ఆయన తన భార్య కళ్ళను దానం చేయడానికి పూనుకున్నారు. పులివెందులకు చెం దిన టెక్నీషియన్ హరీష్ రాజు లావణ్య కార్నియాను సేకరించి హైదరా బాదుకు చెందిన డాక్టర్‌అగర్వాల్ హాస్పిటల్‌కు పంపారు. జేవీవీ అధ్యక్షుడు అరవేటి చం ద్రశేఖర్, సృజన శ్రీను, పల్లవోలు రమణ, శ్రీరాములు, హరేరాం, రాంబాబు, శేఖర్ మధు కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు. ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వల్లూరు, ఆగస్టు 19 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ సంజీవరా యుడు తెలిపారు. పాపాఘ్నినది వద్ద ఇసుకను త రలి స్తున్నారన్న సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా, ఎటువంటి అనుమ తులు లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టుబడ్డాయన్నారు. వాటిని తహసీల్దారు కార్యాల యంలో అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

పెద్దవడుగూరు, ఆగస్టు 19: అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం వీరేపల్లి గ్రామసమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ పెంచలయ్య (38) అక్కడికక్కడే మృతిచెందాడు. అన్నమయ్య జిల్లా రామాపురం మండలం సరస్వతిపల్లె గ్రామానికి చెందిన పెంచలయ్య గ్యాస్ సిలిండర్ల లోడుతో తాడిపత్రి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. బ్రేక్‌డౌన్ కారణంగా రోడ్డుపై నిలిచిపోయిన లారీని వెనుకనుంచి ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన పెంచలయ్య అక్కడిక్కడే మృతిచెందాడు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్యతోపాటు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రెడ్డెప్ప తెలిపారు.

మహిళకు తీవ్రగాయాలు

ములకలచెరువు, ఆగస్టు 19: పొట్లాడుతున్న పొట్టేళ్లను అడ్డుకు నేందుకు యత్నించిన మహిళపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన సోమవారం జరిగింది. ములకలచెరువు మండలం బురకాయలకోట పంచాయ తీ ఎర్రగుడివారిపల్లెకు చెందిన వెంకటరమణారెడ్డి భార్య సిద్ధమ్మ(55) గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం గొర్రెల మందలోని రెండు పొట్టేళ్లు తీవ్రంగా పొట్లాకుంటుండగా గమనించిన సిద్ధమ్మ అడ్డుతగిలింది. దీంతో రెండు పొట్టేళ్లు ఆమె మీద దాడి చేయడంతో చేతులు, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. కుటుంబీకులు చికిత్సల నిమిత్తం 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు.

పులివెందులను సస్యశ్యామలం చేస్తాం

- మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి
- గండికోట నుంచి సీబీఆర్, పైడిపాలెం రిజర్వాయర్ కు నీరు విడుదల

కొండాపురం, ఆగస్టు 19: గండికోట ఎత్తిపోతల పథకం ద్వారా సీబీఆర్, పైడిపాలెం రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నీటితో నింపి పులివెందులను సస్యశ్యామలం చేస్తామని మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) తెలిపారు. కొండాపురం వద్ద ఉన్న రెండు పంప్‌హౌస్‌లలో సోమవారం పూజ కార్యక్రమాలు నిర్వహించి మోటర్లు ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల చరిత్రలో ఆగస్టు మొదటి వారంలోనే శ్రీశైలం జలాశయం నిండటం ఇదే తొలిసారి అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో కరువు వస్తుందని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే మాటలు మానుకోవాలని ఆయన సూచించారు. గండికోట జలాలతో సీబీఆర్, పైడిపాలెం రిజర్వాయ ర్లను పూర్తి స్థాయిలో నింపి సాగునీటి కొరత లేకుండా చూస్తామన్నారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా పులివెందుల నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు నీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. సీబీఆర్‌కు రెండు మోటర్ల ద్వారా 1000 క్యూసెక్కులు, పైడిపాలెం రిజర్వాయర్‌కు ఐదు మోటర్ల ద్వారా 500 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేస్తున్నట్లు జల వనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వైద్యుల ప్రాణాలు తీయడం అమానుషం: తులసి రెడ్డి


వేంపల్లెలో నిరసన వ్యక్తం చేస్తున్న తులసిరెడ్డి, వైద్యులు తదితరులు

వేంపల్లె, ఆగస్టు 18: ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్లు, ఆరోగ్య సిబ్బందిపై దాడులు, హత్యాచా రాలు అమానుషం అని రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది, మహిళలపై దాడులకు నిరసనగా డాక్టర్ ఎస్ఎఫ్ బాషా ఆధ్వర్యంలో సోమవారం వేంపల్లెలో భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు మాన వత్వం నశించిపోతుండగా రాక్షసత్వం, క్రూరత్వం పెరిగిపోతున్నాయన్నారు. వ కలకత్తాలో ఆర్జీ కర్ ఆసుపత్రిలో పీజీ విద్యార్థినిపై హత్యాచారం మానవ జాతికి, మగజాతికి మాయనిమచ్చ అని తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రియ, చక్రపాణిరెడ్డి, రమణారెడ్డి, విజయ భారతి, ఓబుళరెడ్డి, సుష్మ, సుబ్రమణ్యం, అమర్, ఉత్తన్న, వేమా రాజా, బాలం సుబ్బరాయుడు, రాజు, మాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నా భర్త ఆచూకీ తెలపండి

- ఎస్పీకి మహిళ వినతి

కడప (క్రైం), ఆగస్టు 19 : తన భర్త కనిపించక రెండేళ్లవుతున్నా.. పోలీ సులు పట్టించుకోవడంలేదని పి.వెంకటసుబ్బమ్మ, ఆమె కుమారుడు భాస్క రాచారి సోమవారం ప్రజా పరిష్కార వేదికలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వైఎస్ఆర్‌జిల్లా చక్రాయపేట మండలం అద్దాలమర్రి కొండపైన సారా కాస్తుండడంపై పోలీసులకు సమాచారం అందిస్తున్నాడని గ్రామస్థులు తన భర్త ఈశ్వరాచారిపై ఆగ్రహంగా ఉండేవారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఉద్దేశంతో గ్రామానికి చెందిన బి.మల్లికార్జునరెడ్డి, సుధాకర్‌రె డ్డితో పాటు కె.నాగేశ్వర్‌రెడ్డి, సిద్దారెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, చంద్రశేఖరరెడ్డితో పాటు మరికొంత మంది కలిసి 2022 సెప్టెంబరు 1న దాడి చేసి గ్రామానికి దగ్గరలోని కొండ పైకి తరుముకుంటూ వెళ్లారని, ఆ. తరువాత తన భర్త ఆచూకీ తెలియరాలేదన్నారు. ఆ సమయంలో చక్రాయపేట ఎస్ఐగా ఉన్న మల్లికార్జునరెడ్డి కేవలం అదృశ్యం కేసుగా నమోదు చేసి తరువాత పట్టించు కోలేదన్నారు. తన భర్తను చంపేసి ఎక్కడో పడేశారని ఊరంతా అనుకుంటు న్నారని తెలిపారు. తన భర్త ఆచూకీ తెలియజేయాలని, లేదంటేబాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి


మృతిచెందిన సయ్యద్ ఇమ్రాన్

సికెదిన్నె, ఆగస్టు 19: విద్యుదాఘా తంతో ఓ వ్యక్తి మృతి చెందినట్లు సికె దిన్నె పోలీసులు తెలిపారు. బోడెద్దుల పల్లెకు చెందిన సయ్యద్ ఇమ్రాన్ (35) రాయచోటిరోడ్డులోని పవర్‌గ్రిడ్ వద్ద వెల్డింగ్ షాపు పెట్టు కుని జీవనం సాగించేవాడు. సోమ వారం బుగ్గలపల్లె పంచాయతీ గూడవాండ్లపల్లె గ్రామంలో వెల్డింగ్ పనులు చేస్తుండగా కరెంట్ షాక్‌కు గురై మృతిచెందాడు., అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి ..

సికెదిన్నె, ఆగస్టు 19: రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందినట్లు సికె దిన్నె పోలీసులు తెలిపారు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఆవుల సందీప్ (20) , అతని స్నేహితుడు సంతోష్‌తో కలిసి బైకులో ఇంటికి వస్తుండగా ఆటో ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ రిమ్స్‌కు తరలిం చగా, చికిత్స పొందుతూ సందీప్ మరణించాడు. సంతోష్ కోలుకుంటున్నా డని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కడప విజయదుర్గాకాలనీలో చోరీ

- కేజీ వెండి, మూడు తులాల బంగారు, 30వేలు నగదు అపహరణ

కడప (క్రైం), ఆగస్టు 19 : రిటైర్డు ఉద్యోగి ఇంట్లో దొంగలు పడి కేజీ వెండి, మూడు తులాల బంగారం, రూ.30 వేలు నగదు అపహరించుకు వెళ్లారు. తాలూకా పోలీసుల కథనం మేరకు కడప నగరం లోని విజయదుర్గా కాలనీలో నివసించే రిటైర్డు ఉద్యోగి జయరాములు కుటుంబ సభ్యులు వారం రోజుల క్రితం ఇంటికి తాళం వేసి హైదరాబాదుకు వెళ్లారు. సోమవారం ఇంటికి తిరిగి వచ్చి చూడగా తాళాలు పగిలిపోయి కనిపించాయి. కేజీ వెండి వస్తువులు, మూడు తులాల బంగారు నగలు, రూ. 30 వేలు నగదు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు వివరించారు.

స్థలం విషయమై ఘర్షణ

ముద్దనూరు, ఆగస్టు 19: స్థానిక ఎర్రగుంట్ల రోడ్డులోని ఓ వివాదాస్పద స్థలం వద్ద సోమవారం మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మేనమామ కుడుముల మునిరాజారెడ్డి ఎన్డీయే నాయకుడు అల్లీషేర్ మధ్య ఘర్షణ చోటు చేసు కుంది. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు సంఘటనా స్థలం వద్ద సీఐ దస్తగిరి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేయలేదని పోలీసు లు తెలిపారు.

కారుకు నిప్పు


దుండగులు నిప్పంటించిన కారు

వేంపల్లె, ఆగస్టు 19: వేంపల్లె చైతన్య స్కూల్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు కారుకు నిప్పుపెట్టారు. వీరపు నాయునిపల్లె మండలం ఎర మలపల్లెకు చెందిన కరుణాకర్ రెడ్డి తన ఇంటికి సమీపంలో కారును నిలిపి ఉంచగా గుర్తుతె లియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో వెనుకవైపు కాలిపోయింది. దీనిపై విచారి స్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శికి రిమాండ్

ముద్దనూరు, ఆగస్టు 19: ఉపాధి నిధుల దుర్వినియోగం చేసిన కేసులో ఉప్పలూరు గ్రామ కార్యదర్శి రాయపాటి రెహమాన్‌ను సోమవారం రిమాండ్ కు పంపినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. ఈఏడాది ఫిబ్రవరి 29న గ్రామీణ ఉపాధి నిధులు రూ.6.70లక్షలు సొంత ప్రయోజనాలకు వాడుకున్నట్లు కేసు నమోదు కాగా, అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

పెంపుడు కుక్కలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- 60 శాతం వీధికుక్కలకు స్టెరిలైజేషన్
- త్వరలో పునరావాస కేంద్రాల ఏర్పాటు
- ఎంహెచ్‌వో చంద్రశేఖర్

కడప (ఎడ్యుకేషన్), ఆగస్టు 19 : కడప కార్పొరే షన్ పరిధిలోని పెంపుడు కుక్కలకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసరు ఎన్.చంద్రశేఖర్ సూచించారు. కడప నగరంలో 60 శాతం కుక్కలకు స్టెరిలైజేష న్ చేశామన్నారు. త్వరలో కుక్కల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయం ఎంహెచ్ వో ఛాంబరులో ఆయన విలేకరులతో మాట్లా డుతూ కార్పొరేషన్ పరిధిలో 8,340 కుక్కలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిలో 60 శాతం వరకు స్టెరిలైజేషన్ చేయడం జరిగిందన్నారు. మిగతా వాటికి కూడా త్వరలో స్టెరిలైజేషన్ చేస్తామని తెలిపారు. ఎన్‌జీవో సంస్థ ద్వారా కొన్ని కుక్కలను కేర్ సెంటర్లకు తరలించామ న్నారు. ప్రధానంగా రద్దీగా ఉన్న ప్రాంతాల్లో పాఠశాలలు, మందిరాలు తదిరర ప్రదేశాల్లో కుక్కలకు ఫీడింగ్ లేకుండా చర్యలు తీసుకుంటా మన్నారు. పెంపుడు కుక్కలకు మాత్రం రిజిస్ట్రేష న్ తప్పనిసరి చేయాలని సూచించారు.

బుగ్గవంకలో చికెన్ వ్యర్థాలు వేస్తే చర్యలు

కడప నగరంలోని బుగ్గవంకలో చికెన్ వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంహెచ్‌వో హెచ్చరించారు. బీడీ రాజా అనే సంస్థకు చికెన్ వ్యర్థాల సేకరణ కాంట్రాక్టు అప్పగించామన్నారు. ఇందుకు సంబంధించిన వాహనాల్లో మాత్రమే చికెన్ వ్యర్థాలు వేయాల న్నారు. అలాకాకుండా బుగ్గవంక బ్రిడ్జి ప్రాంతాల్లో వేస్తే భారీ జరిమానా తప్పద న్నారు. త్వరలో బుగ్గవంక బ్రిడ్జి సమీపంలో సీసీ కెమెరాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామన్నారు. చికె న్ వ్యాపారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా

● కడప టూటౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన నాగార్జున ● కడప తాలుకా సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు

కడప (క్రైం), ఆగస్టు 19 : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని కడప టూటౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన బి.నాగార్జున అన్నారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదంలాంటి వాటిపై నిఘా ఉంచుతామని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు శాంతిభద్రతలను పరిరక్షిస్తామన్నారు. రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహణతో నగరంలో శాంతిభద్రతలను కాపాడతామన్నారు. అలాగే గంజాయిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

సీఐ నేపథ్యం: అనంతపురానికి చెందిన బి.నాగార్జున 2004 బ్యాచ్‌కు చెందినవారు. జిల్లాలో ఎస్ఐగా పలు స్టేషన్‌లలో విధులు నిర్వహించారు. 2018లో సీఐగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం కడప రైల్వే సీఐగా పనిచేస్తూ బదిలీపై కడపకు వచ్చారు. ఈయన రాష్ట్రపతి శౌర్యపతకం 2009లో, ముఖ్యమంత్రి శౌర్య పతకం 2010లో అందుకున్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండి

అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, జూదం క్రికెట్ బెట్టింగ్, గంజాయి లాంటి వాటిపై సమాచారం ఇవ్వాలని తాలుకా సీఐగా బాధ్యతలు స్వీకరించిన జి.వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు. కడప తాలుకా సీఐగా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు శాంతిభద్రతలను పరిరక్షిస్తామన్నారు.అనుమానితులపై నిఘా ఉంచడంతో పాటు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి వారి ప్రవర్తనపై ఆరాతీస్తామన్నా రు.

సీఐ నేపథ్యం: కర్నూలు జిల్లాకు చెందిన జి.వెంకటేశ్వర్లు 2002 బ్యాచ్‌కు చెందినవారు. ఎస్ఐగా అనంతపురం జిల్లాలోని పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహించారు. 2011లో సీఐగా పదోన్నతి పొంది కడప జిల్లాలోని జమ్మలమడుగు, వేంపల్లె సర్కిల్ కార్యాలయాల్లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం కదిరి రూరల్ నుంచి బదిలీపై కడప తాలుకా పోలీసుస్టేషన్‌కు వచ్చి బాధ్యతలు స్వీకరించారు.


మాట్లాడుతున్న కడప టూటౌన్ సీఐ నాగార్జున...


కడప తాలుకా సీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు

ఆర్కేవ్యాలీ ఎస్ఐగా భాస్కర్‌రెడ్డి



వేంపల్లె, ఆగస్టు 19: వేంపల్లె మండలం ఇడుపులపాయ పంచాయతీలోని ఆర్కేవ్యాలీ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా భాస్కర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎర్రగుంట్లలో ఎస్ఐగా పనిచేస్తున్న ఆయన ఇక్కడకు బదిలలీపై వచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకోసం శ్రద్ధగా పనిచేస్తామని ఆయన తెలిపారు. కాగా ఆర్కేవ్యాలీలో ఎస్ఐగా పనిచేస్తున్న రంగారావు వేంపల్లె పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

చౌక బియ్యం స్వాధీనం

చెన్నూరు, ఆగస్టు 19 : మండల కేంద్రమైన చెన్నూరులో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 15 బస్తాల చౌకబియ్యం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పురుషోత్తంరాజు తెలిపారు. డీలర్ల వద్ద నుంచి బస్తాల ట్యాగ్‌లతో సహా 15 బియ్యం బస్తాలు ఏపీ 39 యు ఈ 1190 నెంబరు గల ఆటోలో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్నాయని సమాచారం రావడంతో వాటిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కలెక్టర్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

కడప(కలెక్టరేట్), ఆగస్టు 19: రక్షాబంధన్ సందర్భంగా సోమవారం నగరంలో రాఖీ పండుగ జరుపుకున్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లోతేటి శివశంకర్‌కు ఓంశాంతి బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు.


కలెక్టర్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

కడప (సెవెన్‌రోడ్స్), ఆగస్టు 19 : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు మనోహర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరుకు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ హెల్పర్లకు ప్రమోషన్లు, బదిలీలు ఇవ్వాలన్నారు.

సహకరించండి.. ప్రమాదాలు నివారిద్దాం: సీఐ

చెన్నూరు, ఆగస్టు 19 :'సహకరించండి.. ప్రమాదాలు నివారిద్దాం' అంటూ సీఐ పురుషోత్తంరాజు పేర్కొన్నారు. సోమవారం చెన్నూరు హైవే రహదారిపై ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ పడితే అక్కడ ఆపడం వల్ల గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయాయని, అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా బస్సులను చెప్పిన స్టేజీల వద్దనే నిలిపి సహకరించాలని కోరారు. హైవే రహదారిపై ఇష్టానుసారంగా బస్సులతో పాటు అన్నిరకాల వాహనాలు నిలిపి ప్రమాదాలకు కారణం కావద్దన్నారు. అనంతరం ఆర్టీసీ, ఇతర వాహనాల డ్రైవర్లతో మాట్లాడారు. అలాగే కడప, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు ఆర్టీసీ డిపోల డీఎంలతో కూడా మాట్లాడతానన్నారు. నేటి నుంచే మైదుకూరు వైపు వెళ్లే బస్సులు గతంలో ఉన్నదానికన్నా 150 అడుగుల ముందు, కడప వైపు వెళ్లే బస్సులు వారి ముందుకు 150 అడుగులు వెళ్లి ఆపాలని సూచించారు. అలా కాకుండా ఇష్టానుసారంగా వాహనాలు నిలిపితే చర్యలు తప్పవ న్నారు. ఈ విధానానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


చెన్నూరు కొత్తరోడ్డు వద్ద బస్సు డ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ పురుషోత్తంరాజు

తెలుగు దినపత్రిక ద్వారా విక్రయ అగ్రిమెంటు గురించి దావా నోటీసు

నా కక్షిదారుడు వై.యస్.ఆర్.జిల్లా, కడప సిటీ, మునిరావు వీధి, డోర్ నెం. 6/99 రు ఇంటిలో కాపురం వుండు దౌజ సుజాతి లీ ఖాన్ తండ్రి దావుద్‌ఖాన్‌గారి తరపున యావన్మంది ప్రజానీకానికి ఈ దినపత్రికద్వారా బహిరంగ పరచడము ఏమనగా| షెడ్యూలు దాఖలా ఆస్తి ఇదివరలో వై.యస్.ఆర్.జిల్లా, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు టౌన్ గురవయ్య తోట వీధిలోని, డోర్‌నెం. 36/547-ఎ గల ఇంటిలో నివాసము ఉండే 1) కమలకూరు సుబ్బారెడ్డిగారి కుమారుడు కమలకూరు ఆంజనేయరెడ్డి ఈయనద కుమారుడు 2) కమలకూరు సుధీర్‌కుమార్‌రెడ్డి, 3) వై.యస్.ఆర్.జిల్లా కమలాపురం మం., కె.జంగంపల్లె గ్రామంలోని డోర్‌నెం. 7/84గల ఇంటిలో నివాసమువుంటే పుత్తా రఘురామిరెడ్డిగారి భార్య పుత్తా అనూష అనువారికి సరియైన క్రమమైన 29.07.2019 వతేదీన రెండు రిజిష్టరు పత్రముల ద్వారా చట్టపరిధిలో హక్కు అనుభవం సంక్రమించి యెడతగని బహిరంగమైన హక్కు అనుభవం కల్గియున్నారు. పై తెలిపిన ముగ్గురు హక్కుదార్లు తప్ప ఇతర హక్కు బాధ్యత అనుభవము వగైరాలు ఎంతమాత్రంలేదు. అట్లు కోరుటకు బాధ్యతలు వగైరాలుసహా ఎంత మాత్రములేదు. ఇట్లుండగ పై తెలిపిన ముగ్గురు ఆస్తి యజమానులు షెడ్యూల్డు దాఖల ఆస్తి మా కక్షిదారు మరియు వై.యస్.ఆర్.జిల్లా వల్లూరు మండలంలో పెద్దపుత్తగ్రామంలోని డోర్‌నెం. 1/44గల ఇంటిలో నివాసం ఉండే తాడిగొట్ల చిన్నవెంకటసుబ్బారెడ్డి గారి కుమారుడు తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి ఆధార్ నెం. 615547271731 కమలాపురం నందు గల సూర్య హైస్కూల్ కరస్పాండెంట్ అనువారలకు విక్రయించుటకు మనఃపూర్వకముగా ఒప్పి షెడ్యూల్డు ఆస్తిని నిఖరమైన ధర అనగా అక్షరాలా రూ. 10,00,00,000/-లు (అక్షరాలా పది కోట్ల రూపాయలు) సమముగా ఏర్పాటు చేసుకొని 31.03.2021వ తేదీన జాయింట్ విక్రయ ఖరారు అగ్రిమెంటులోని విషయాలను మనఃపూర్వకముగా ఒప్పి వ్రాయించియున్నారు. సదరు 31.03.2021 అగ్రిమెంటులోని యావత్ విషయాలు నిజమైన మరియు న్యాయమైనవి అయినందువలన వ్రాయించి యిచ్చినవారు మరియు వ్రాయించుకొన్నవారు ఉభయుల సమ్మతిన వెంటనే అమలులోనికి రాబట్టి ఈ రోజు సరికి అమలులో ఉన్నది. పై విషయముల రీత్యా మరియు 31.03.2021గల అగ్రిమెంటులోని విషయముల రీత్యా షెడ్యూలు ఆస్తిలో నా కక్షికర్తకు అర్థ సగభాగమునకు మిగిలిన అర్థ సగభాగముపై తెలిపిన వెంకటసుబ్బారెడ్డిగారికి మాత్రమే బాధ్యత పడివున్నది. ఇందులో ఇతరులకు ఏ విధమైన సంబంధము బాధ్యత వగైరాలు ఎంతమాత్రం లేవు. పై తెలిపిన వెంకటసుబ్బారెడ్డి మరియు మా కక్షిదారు షెడ్యూలు ఆస్తిని గురించి లే అవుట్ (Layout) సిద్ధం చేసుకొని 19 ప్లాట్లుగ విభజించుకొనియున్నారు. సదరు ఏర్పాటు ప్రకారం వ్రాయించుకొన్నవారు అయిన నా కక్షిదారు మరియు వెంకటసుబ్బారెడ్డిగారు ఇతరాదులతో ఏర్పాటు చేసుకొన్న విక్రయ ఏర్పాటు ప్రకారం విక్రయించుచూ అందులో రాబడిన పైకంతో ఏర్పాటు చేసుకొన్న పైకంను విక్రయ అగ్రిమెంటు వ్రాయించి ఇచ్చిన వారికి ఎప్పటికప్పుడు ఏ విధమైన డీఫాల్ట్ లేకుండా చెల్లించుచూ వస్తున్నారు. ఒక్కవాక్యంలో చెప్పవలెనన్న విక్రయించిన వారల నుండి రిజిష్టరు పత్రముల లే అవుట్‌లో చూపిన ప్లాట్స్‌లను గురించి క్రమమైన రిజిష్టరు దస్తావేజులో చూపిన ప్లాట్స్‌లను గురించి క్రమమైన రిజిష్టర్డ్ దస్తావేజు వ్రాయించుటలో ఏవిధమైన ఇబ్బందిగాని లేక అసౌకర్యంగాని మా కక్షిదారు ఎప్పుడుగాని సంభవించి ఉండలేదు. ఆస్తి హక్కుదారులు, పెద్దమనుషులు తరహాగా మసులు కొనుచున్నారు. ఈ రోజు సరికి రిజిష్టర్ విక్రయ పత్రములు ద్వారా విక్రయించిన లే అవుట్ (Layout)లోని ప్లాట్లుపోను మిగిలిన ప్లాట్లలోని 5,7,9,13 నుండి 15 ఇతర జాయింట్ విక్రయ అగ్రిమెంటు వ్రాయించుకొన్న వారైన వెంకటసుబ్బారెడ్డి భాగమునకు మా కక్షిదారు భాగమునకు ప్లాట్లు 6,8,10 నుండి 12 రాబడి ఈ రోజుకిక మా కక్షిదారు హక్కు అనుభవం వగైరాలతో నిరాక్షేపణగా వున్నది. పై తెలిపిన వెంకటసుబ్బారెడ్డికి చూపబడినప్లాట్లు 5,7,9,13 నుండి 15పైకి ప్లాట్లు 13,14, 15 ఈ మూడుప్లాట్లు ఇతరాదులకు విక్రయిస్తున్నాడు. అటు తరువాత సదరు వెంకటసుబ్బారెడ్డి దురాశకులోనై ఇతరుల ప్రోద్బలంతో మరియు రాజకీయ ఒత్తిళ్ళకులోనై భిన్నమైన మరియు మాకక్షిదారు నిలుపుకొని మరియు సంబంధించిన 6,8,10 నుండి 12 ప్లాట్లను గురించి అవసరమైన పేచీలు మరియు పీటముల్లుతో లేనిపోని అసౌకర్యము, దురుద్దేశపూర్వకముగా ఇటీవల కాలంలో ప్రవర్తించుచున్నాడు. అట్లు పైతెలిపిన వెంకట సుబ్బారెడ్డి మా కక్షకర్తకుగల మరియు సంబంధపడిన 6,8,10 నుండి 12 ప్లాట్లు గురించి ఏ విధమైన పేచీలు కల్గుచేయుటకు ఏ విధమైన కారణములు వగైరాలు ఎంత మాత్రంలేదు. మా కక్షిదారు ఈరోజు సరికి ఏర్పాటు చేసుకొన్న ఒడంబడికరీత్యా గౌరవభావంతో మసలుకొంటున్నారు. శ్రీ వెంకటసుబ్బారెడ్డిగారు ఈమధ్య కల్గుజేయుచున్న పేచీలు వగైరాలుగురించి మా కక్షిదారుచేసిన అనేకములైన పంచాయతీలు, మంచి సలహా వగైరాలు ఎంతమాత్రము ఒప్పుకొనక నిర్లక్ష్యం వైఖరితో పెడచెవిన నష్టం కల్గుచేయు పెట్టుచున్నాడు. షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన మూలపత్రములు మరియు అసలు పత్రము 31.03.2021గల విక్రయ అగ్రిమెంటు ఒరిజినల్ (Original) పత్రముసహా తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి తన స్వాధీనంలో ఉంచుకొని మా కక్షికర్తకు అందుకు సంబంధించిన జిరాక్స్ కాపీలు మాత్రమే మా కక్షదారు పరిశీలన నిమిత్తం ఇచ్చియున్నారు. పై కారణములు మరియు ఇతర కారణములను అనుసరించి నా కక్షికర్త తనకు రాబడిన మరియు నిలుపుకున్న ప్లాట్లు 6,8, 10నుండి 12లను గురించి షెడ్యూలు ఆస్తినుండి క్రమమైన దస్తావేజులు తనపేర పొందుటకు నిర్ణయించుకొనియున్నాడు. ఇందులో మీరు జాప్యం జరగకుండ ఉండుటకుగాను మరియు 31.03.2021గా విక్రయ అగ్రిమెంటురీత్యా సంక్రమించిన హక్కు వగైరాలతో ప్లాట్లుగురించి పొందుటకు ఎల్లవేళల సిసిద్ధులుగా తగిన పైకంతో సిద్ధముగాయున్నాడు. కావున ఈ దిన పత్రిక డిమాండురీత్యా షెడ్యూలుదాఖలా ఆస్తిపైతెలిపిన ముగ్గురు హక్కుదారులు మరియు తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి కలిసి ఏకసుల్లై 30.08.2024వతేదీన కడప రూరల్ రిజిష్టర్ ఆఫీసునందు విలువ అగ్రిమెంటు ప్రకారం రూ. 15,00,000/- (అనగా రూ. 30,00,000/-లు అర్థ సమభాగం) ఇచ్చుటకు మరియు తన ప్లాట్లుగురించి క్రమమైన రిజిష్టరు దస్తావేజు అతని ఖర్చులతో చట్టపరిధిలో పొందుటకు సిద్ధముగా ఉన్నాడు. కాన ఈ దినపత్రికలోని విషయములను అనుసరించి ఆస్తి హక్కుదార్లు అయిన పై ముగ్గురు యజమానులు మరియు తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (అనగా మా కక్షిదారుతో సగభాగం వ్రాయించుకున్న) రూరల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, కడపలో పైతేదీన ఖుద్దుగ (Personalగ) హాజరై చట్టపరిధిలో మా కక్షికర్తకు పై తెలిపినప్లాట్లు 6,8,10 నుండి 12 విక్రయం వగైరాలు చేయించువలెను. ఇందులో పై తెలిపిన వారలలో ఎవరైనని నడుచుకొనక, భిన్నముగ ప్రవర్తించిన ఎడల మా కక్షికర్త చట్టపరిధిలో తనకుగల హక్కు వగైరాలను కడపలో నిర్ణిత న్యాయస్థానంలో దావా వగైరాలను దాఖలుచేసి కోర్టుద్వారా పొందుటకు సంపూర్ణ హక్కుదారుడైయున్నాడు. ఇందుగల యావత్తుఖర్చు, నష్టంవగైరాలను భిన్నముగా నడుచుకొన్న వారలు సంపూర్ణ బాధ్యతలు కాగలరు. వినమ్రతతో సకాలంలో నడుచుకొని పై తెలిపిన నా కక్షికర్తకు 31.03.2021వ తేదీ విక్రయ అగ్రిమెంటురీత్యా సంక్రమించిన "EXECUTORY RIGHTS CONCLUDE" చేయవలెనని కోరడమైనది. షెడ్యూలు : 1వ అయిటం:- వై.యస్.ఆర్.డి., కడప రూరల్ రి.డి., కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా గూడూరు డివిజన్, వినాయక సర్కిల్, విజయదుర్గ టెంపుల్ ఏరియా, చిత్తూరు టు కర్నూలు హైవే రోడ్డులో జాగాకు నెంబరు వారి వివరము- యస్.నెం. 280 పైకి రు. 0.50 సెంట్లు లేక 2441.30 చ.గజములుగల జాగా, ఇందుకు దిశలు:- తూర్పు : ఇదే సర్వేనెంబరులోని ఇతరుల భూమి, పడమర : నేషనల్ హైవే - 18 చిత్తూరు కర్నూలు హైవే, ఉత్తరం : ఇతరుల భూమి, దక్షిణం: పి. సుబ్రమణ్యంగారి భూమి, ఈహద్దుల మధ్యవుండే యాభైసెంట్లు లేక 2441.30 చ.గజములుగల జాగా, ఇందుకు సంబంధించిన యావత్తు ఈజుమెంటు హక్కుల తోసహా . 2వ అయిటం :- వై.యస్. ఆర్.డి., కడప రూరల్ రి.డి., కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గూడూరు డివిజన్, వినాయక సర్కిల్, విజయ దుర్గ టెంపుల్ ఏరియా, చిత్తూరు టు కర్నూలు హైవే రోడ్డులోని జాగాకు నెంబరు వారి వివరము:- యస్.నెం. 280 పైకి యు.0.50 సెంట్లు లేక 2441.30 చ.గజములుగల జాగా, ఇందుకు దిశలు:- తూర్పు : ఇదే సర్వేనెంబరులోని ఇతరుల భూమి, పడమర : నేషనల్ హైవే - 18 చిత్తూరు కర్నూలు హైవే, ఉత్తరం:సి.ఆర్.వి. సుబ్బారెడ్డి వారికి సంబంధించిన ఆస్తి, దక్షిణం : యస్. కమాల్‌సాబ్ అమ్మిన భూమి. ఈ హద్దులమధ్య యాభైసెంట్లు లేక 2441.30 చ.గజములుగల జాగా, ఇందుకు సంబంధించిన యావత్తు ఈజుమెంటు హక్కులతో సహా. షెడ్యూలు పైకి ఇదివరకే లే అవుట్ (Layout)లో చూపబడిన మరియు 17.11.2021వ తేది గల భాగపరిష్కార అగ్రిమెంటులో చూప బడిన ప్లాట్లు 6,8,10 నుండి 12 మాత్రమే.

పి. అక్బర్ అలీఖాన్, అడ్వకేట్, కడప.

'దళితులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి'

కడప (నాగరాజుపేట), ఆగస్టు 19: బద్వేలు పట్టణం సి.కొత్తపల్లె గ్రామంలో ప్రభుత్వ భూమిలో నివాసం ఏర్పరచుకుని నివసిస్తున్న దళితులపై దాడిచేసిన రామచంద్రారెడ్డి వర్గీయులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు బూసుపాటి కిశోర్‌కుమార్, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సత్తార్, బీఎస్పీ నాయకుడు గురప్ప డిమాండ్ చేశారు. సోమవారం వారి ఆధ్వర్యంలో కలెక్టరు శివశంకర్‌కు వినతిపత్రం అందించారు. కొత్తపల్లి గ్రామంలో నిరుపేదలైన దళిత వర్గానికి చెందిన వారిపై రామచంద్రారెడ్డి వర్గీయులు కులం పేరుతో దూషించి దాడి చేసి గాయపరిచారని, వెంటనే నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

జనరల్ రైలు బోగీలను పెంచండి: ఆర్పీపీ

కడప (సెవెన్‌రోడ్స్), ఆగస్టు 19 : రైలు ప్రయాణం ఎంతో సుఖవంతమైనదని భావించి ఎక్కువ మంది ప్రజలు జనరల్ బోగీలలో ప్రయాణం చేస్తుంటారని, బోగీలను పెంచాలని ఆర్పీపీ నగర కార్యదర్శివర్గ సభ్యుడు మడగలం ప్రసాద్ అన్నారు. సోమవారం కడప రైల్వేస్టేషన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఆర్టీసీ చార్జీలు ఎక్కువగా ఉండడంతో రైలు ప్రయాణాన్ని ప్రజలు ఇష్టపడుతున్నారన్నారు. అయితే జనరల్ బోగీలు లేక ఎక్కువగా మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

సరళ రుణకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల టౌన్, ఆగస్టు 19: పట్టణంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు (మెయిన్ బ్రాంచ్)లో ఏర్పాటుచేసిన సరళరుణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీఎం పీఆర్ పడగెటవార్ అన్నారు. సోమవారం సరళ రుణకేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవల అందించేందుకు సరళ రుణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అన్ని బ్యాంకుల కంటే డిపాజిట్లపై అధిక వడ్డీ చెల్లిస్తామన్నారు.

భార్యపై భర్త దాడి - కేసు నమోదు

వేంపల్లె, ఆగస్టు 19: వేంపల్లె శ్రీరామ్‌నగర్‌లో భార్య దేవిపై భర్త గంగాధర్ దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు సీఐ సురేష్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీరామ్‌నగర్‌కు చెందిన గంగాదర్‌కు తాళ్లపల్లెకు చెందిన దేవితో వివాహమైంది. శ్రీరామ్‌నగర్‌లో ఉంటున్నారు. భార్యపేరుతో ఉన్న ఇంటిని అమ్మి డబ్బు ఇవ్వాలని వేధిస్తూ ఘర్షణపడ్డారు. భార్యపై దాడిచేసి గాయపరిచాడు. భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ తిరుపాల్‌నాయక్ కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

కడప రూరల్, ఆగష్టు 19 : కడప నగరం 18వ డివిజన్ స్వామినగర్‌లోని బుగ్గవంక పక్కన నూతన ఆలయంలో గ్రామ దేవత గంగమ్మతల్లి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించినట్లు టీడీపీ నాయకుడు నాగిరెడ్డిపల్లె సహకార సొసైటీ మాజీ అధ్యక్షుడు, ఊటుకూరు మాజీ సర్పంచ్ పొన్నోలు సుబ్బిరెడ్డి పేర్కొన్నారు. ఇక్కడి గంగమ్మతల్లి ఆలయం బుగ్గవంక ప్రవాహంలో కొట్టుకుపోయిందన్నారు.దీంతో గ్రామపెద్దలు రమణయ్య, పవన్‌కుమార్, శేఖర్, అంకయ్య, మురళీ, నాగేశ్వరరెడ్డి తదితరులు ఆధ్వర్యంలో భక్తులు నూతన ఆలయాన్ని నిర్మించారన్నారు.

రిమ్స్ వైద్యుల నిరసనకు జనసేన సంఘీభావం

కడప (సెవెన్‌రోడ్స్), ఆగస్టు 19 : కోల్‌కత్తాలో పీజీ వైద్యవిద్యార్థినిపై చోటు చేసుకున్న అమానవీయ సంఘటనను ఖండిస్తూ రిమ్స్ వైద్యులు చేపట్టిన నిరసనకు జనసేన సంఘీభావం తెలిపింది. ఆ మేరకు జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కో ఆర్డినేటరు, కడప అసెంబ్లీ ఇన్‌చార్జ్ సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ వెంటనే నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటరు పత్తి విసు, నగర అధ్యక్షుడు బోరెడ్డి నాగేంద్ర, జనసేన సీనియర్ నాయకులు మాలేశివ, అక్కాయపల్లె వెంకటేశ్, పొలిటికల్ కార్యదర్శి ఫ్రాన్సిస్, అలీ పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ డే

వేంపల్లె, ఆగస్టు 19: ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా వేంపల్లెలో ఫొటోగ్రాఫర్లు ఘనంగా జరుపుకొన్నారు. వేంపల్లె ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తరపున సోమవారం స్థానిక పార్కులో కేక్ కటింగ్ చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లెలోని ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పౌర్ణమి దినోత్సవం

వల్లూరు, ఆగస్టు 19 : మండల పరిధిలోని దుగ్గాయపల్లెలోవెలసిన చౌడేశ్వరి మాత ఆలయంలో శ్రావణ పౌర్ణమి (రాఖీ పౌర్ణమి)ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి పూలు, నిమ్మకాయలు సమర్పించి దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

వేతనాలు వెంటనే చెల్లించాలి

కడప (సెవెన్‌రోడ్స్), ఆగస్టు 19 : ప్రభుత్వ పాఠశాల్లో విధులు నిర్వహిస్తున్న స్వీపర్లు, వాచ్‌మెన్లకు వెంటనే వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ బాదుల్లా డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వీపర్లకు నాలుగు నెలలుగా, వాచ్‌మెన్లకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వలేదన్నారు. పెండింగు వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. స్వీపర్ల యూనియన్ నాయకురాళ్లు కుమారి, మంజుల, షకీలా, భారతి పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన వేణగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ


ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మవార్లు

సింహాద్రిపురం, ఆగస్టు 19: సింహాద్రిపురం వేణగోపాలస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా ముగిసింది. అనంతరం రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని భక్తులు కన్నులారా చూసి దర్శించుకుని తరించారు. సింహాద్రిపురంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

లీగల్ ఎయిడ్ క్లినిక్ సేవలను వినియోగించుకోండి

● సీనియర్ సివిల్ జడ్జి బాబాఫక్రుద్దీన్

కడప రూరల్, ఆగష్టు 19 : రైతు బజారు, రిమ్స్ ఆవరణంలో డిఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోవాలని డిఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబాఫక్రుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం జడ్జి రైతు బజారు, రిమ్స్ ఆవరణంలోని లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను విజిట్ చేశారు. రిమ్స్ డిప్యూటి సూపరింటెండెంట్ డాక్టర్ సర్వేశ్వరరెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ రాజేశ్వరి, వైద్య సిబ్బంది, రైతు బజారు ఎస్టేట్ ఆఫీసర్ నాయక్, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రైవేటు, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్ల తనిఖీ

కడప (క్రైం), ఆగస్టు 19: కడప నగరంలోని పలు కళాశాల విద్యార్థినుల ప్రైవేటు, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను సోమవారం సాయంత్రం మహిళా ఎస్ఐలు శాంతమ్మ, లక్ష్మి, నస్రీన్, హైమావతి సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగం చేస్తున్న కార్యాలయాల్లో కానీ, కళాశాల్లో కానీ ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలన్నారు.

ప్రైవేటు బాయ్స్ హాస్టల్స్ తనిఖీలు

ఎస్పీ ఆదేశాల మేరకు కడప నగరంలోని ఐదు ప్రైవేటు బాయ్స్ హాస్టల్స్‌ను సోమవారం వన్‌టౌన్ ఎస్ఐ అమర్‌నాథరెడ్డి, చిన్నచౌకు ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి, తాలుకా ఎస్ఐ తాహిర్‌హుసేన్ తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. హాస్టళ్లల్లో ఉన్న యువకుల వివరాలను తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పనితీరును పోలీసులు పరిశీలించారు. చెడు వ్యసనాలకు జోలికెళ్లవద్దని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

ఘనంగా బలరామ పూర్ణిమ



చెన్నూరు, ఆగస్టు 19:చెన్నూరులో సోమవారం బలరామ పూర్ణిమ నిర్వహించారు. కొండపేట ఇస్కాన్ టెంపుల్ గురువు మాధవస్వామి మాట్లాడుతూ బలదేవుడు సాక్షాత్తు క్రిష్ణభగవానుడే అన్నారు. బలరామ క్రిష్ణులకు వివిధ రకాల అభిషేకాలు, పూజలు, అలంకారాలు చేశారు. సంకీర్తన నిర్వహించారు.

నగరంలో కుక్కల బెడద

కడప (సెవెన్‌రోడ్స్), ఆగస్టు 19 : కడప నగరంలో కుక్కల బెడద అధికంగా ఉందని జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లయన్ పఠాన్ ఖాదర్‌బాషా, సంఘ సేవకులు షేక్ చాంద్‌బాషా తెలిపారు. సోమవారం కడప నగర పాలక ప్రజా సమస్యల వేదికలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని నగరపాలక కమిషనరుకు వినతిపత్రం అందించారు. పిచ్చికుక్కలు నగరంలో ఎక్కువగా తిరుగుతున్నాయని వాటిని నిర్మూలించాలని కోరారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి: బీజేపీ

కడప (మారుతీనగర్), ఆగస్టు 19 : కడప కార్పొరేషన్ నుంచి నెల్లూరు జిల్లాకు తరలించే చికెన్ వేస్ట్ విషయంలో జరిగిన అవినీతిపై తక్షణమే విచారణ చేపట్టాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రెండు రోజులకొక సారి కడప కార్పొరేషన్ నుంచి సుమారు 20 నుంచి 25 డ్రమ్ముల వరకు నెల్లూరు జిల్లాలో గల చేపలు, రొయ్యల చెరువులతో పాటు పందుల పెంపకానికి చికెన్ వేస్ట్‌ను తరలిస్తుంటారన్నారు. కడప కార్పొరేషన్ మెడికల్ హెల్త్ డిపార్ట్‌మెంటుకు చెందిన కొంత మంది అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ అవినీతి భాగోతం చాలా కాలం నడిచిందన్నారు. తొలుత ఈ తరలింపు ప్రక్రియకు టెండరును రూపొందించినప్పటికీ ఆ పద్ధతిని సంబంధిత మెడికల్ హెల్త్ అధికారులు అపహాస్యం చేశారని ఆరోపించారు. ఆ టెండరుకు ఇద్దరే కాంట్రాక్టర్లు కోడ్ చేయగా, కాంట్రాక్టు పొందిన వ్యక్తి కార్పొరేషన్‌కు రూ.ఐదు లక్షలు జమ చేశారన్నారు. అవినీతికి అలవాటుపడ్డ కార్పొరేషన్ మెడికల్ హెల్త్ అధికారులు ఆ కాంట్రాక్టు దక్కని మరో వ్యక్తికి ఆ కాంట్రాక్టుగిరిని రూ. 15 లక్షలకు అప్పగించినట్లు తెలిసిందన్నారు. ఈ విషయం రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణకు, అలాగే రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళతామన్నారు.

లోకేశ్‌ను కలిసిన సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్

కడప (సెవెన్‌రోడ్స్), ఆగస్టు 19 : విజయవాడలో సోమవారం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్‌ను ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్, కార్యదర్శి ఎం.బాలకాశి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లిఖార్జునరెడ్డి, ప్రధాన కార్యదర్శి సీవీ మం జునాథ్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో భాగంగా 7329 మంది ఎనర్జీ అసిస్టెంటు/సెక్రటరీలను నియమించారన్నారు. ఎనర్జీ సెక్రటరీలు మాత్రం గ్రామ సచివాలయం దాటి సుమారు 15కి.మీ పైబడి సీనియర్ విద్యుత్ ఉద్యోగులు చేసే పని చేస్తున్నారన్నారు. ఇప్పటికే పలు రకాల ప్రమాదాలతో వంద మందికి పైగా చనిపోయారన్నారు. వారిలో అంగవైకల్యం పొందిన వారు కూడా ఉన్నారన్నారు. కావు న ఏపీఎస్ఈబీ పాత సర్వీసు రూల్స్‌ను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి సుధీర్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామక్రిష్ణ, అనిల్, హరి, క్రిష్ణ, నయీం తదితరులు పాల్గొన్నారు.


నారా లోకేశ్‌తో సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు

సంస్కృతీ సంప్రదాయాలకు కడప జిల్లా నిలయం: కలెక్టర్

కడప (ఎర్రముక్కపల్లె), ఆగస్టు 19 : కడప జిల్లా సాంస్కృతీ సంప్రదాయాలకు నిలయమని వాటి విలువను నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఇంటాక్ జిల్లా చాప్టర్ కన్వీనరు కె.చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కోదండరామాలయంలో ఫోటోగ్రఫీ ప్రదర్శన చేశారు. వరల్డ్ లైఫ్ చిత్రాలు, సాహస సౌందర్యచిత్రాలు జిల్లాలోని ప్రసిద్ధ శిల్పకళ, నదులు, దేవాలయాలకు సంబంధించి కళ్లు చెదిరే దాదాపు 450కి పైగా రంగురంగుల ఫోటోలను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రాలను తిలకించి వాటిని తీసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ ఆదిస్థాయి నుంచి జీవనోపాధిగా ఎదిగిందని, ప్రతి ఒక్కరూ ఉత్తమమైన అభిరుచిని పెంచుకోవాలన్నారు. జిల్లా కళలు, సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక అంశాలపై ఆసక్తికర విషయాలు వివరించడం విశేషం. కొద్దిసేపు జిల్లాలో తెలుగుభాషా ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఇంటాక్ ప్రతినిధులు సీనియర్ ఫోటోగ్రాఫర్ యల్లేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పాత కెమెరాల ప్రదర్శన, వాటి పనితీరుపై ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సలీంబాషా,, వైవీయు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసరు ఈశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధనరాజు, ఇంటాక్ సభ్యులు కొండారెడ్డి, లెక్చరర్ గురుమోహన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సంజీవరెడ్డి, రాఘవేంద్రవర్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కడప రూరల్, ఆగష్టు 19 : పశువుల ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆగస్టు 20 నుంచి సెప్టెంబరు 18 వరకు చేపట్టే గాలికుంటు, బ్రూసెల్లా వ్యాధి టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. సోమవారం పోస్టర్లన్ను ఆవిష్కరించారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

కపడ(క్రైం), ఆగస్టు 19: కడప నగరం చలమారెడ్డిపల్లె క్రాస్ వద్ద గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు రిమ్స్ సీఐ సీతారామిరెడ్డి తెలిపారు. సీఐ వివరాల మేరకు... చిన్నచౌక్ కొండాయపల్లెకు చెందిన సల్లా నాగేశ్వర్‌రెడ్డి కిరాణం వ్యాపారం చేస్తూ నష్టపోయి గంజాయి వ్యాపారం ప్రారంభించారు. స్నేహితుడు సాంబశివుడితో కలిసి గంజాయి విక్రయించే వాడు. సోమవారం అతన్ని అరెస్టు చేసి 1కిలో గంజాయి, ఐదు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వివరించారు.

'పాలకొండరాయ దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తా'

కడప (ఎడ్యుకేషన్), ఆగస్టు 19 :కడప నగర శివారులో వెలసిన పాలకొండరాయ దేవస్థాన అభివృ ద్ధికి కృషి చేస్తానని ఆలయ ఛైర్మన్ బుర్రి రెడ్డయ్యయాదవ్ పేర్కొన్నా రు. సోమవారం ఆయన ఆలయ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి తనపై ఎంతో నమ్మకముంచి ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి ఆలయ ర్మన్‌గా ఆయనచే ప్రమాణ స్వీకారం చేయించారు.

యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులకు పతకాలు

పులివెందుల టౌన్, ఆగస్టు 19:విజయనగరంలోని రాజీవ్‌స్టేడియంలో ఈనెల 17, 18వ తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో పులివెందుల యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పతకాలు సాధించారు. అండర్-46 వైట్ కేటగిరీలో మంజు, అండర్ -53లో సిరి వెన్నెల, అండర్-63లో చరణ్‌కుమార్ సిల్వర్ మెడల్స్, అండర్-80 కేజీల విభాగంలో గురువేంద్ర బ్రాంజ్ మెడల్ సాధించారు. అలాగే కడప ఓవల్ థర్డ్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకుందని మాస్టర్ దినేష్ తెలిపారు. వీరిలో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలో పాల్గొంటారని దినేష్ పేర్కొన్నారు.

ఆస్తి పన్ను పెంపును ఉపసంహరించుకోవాలి

● కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సీపీఐ నిరసన

కడప (ఎడ్యుకేషన్), ఆగస్టు 19 : ప్రజలపై ఇష్టారాజ్యంగా పెంచిన పన్నులను రద్దు చేయాలని, ప్రధానంగా ఆస్తి పన్ను పెంపును ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ జిల్లా వ్యాప్త ఆందోళనలో భాగంగా కార్పొరేషన్ ఎదుట నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్ను పెంపు జీఓలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2020 సర్దుబాటు చార్జీల పేరుతో సుమారు రూ.18 కోట్ల అదనపు భారాన్ని ప్రజలపై మోపడం సరికాదన్నారు. అనంతరం కమిషనర్ వైఓ నందన్‌కు వినతిపత్రం అందించారు.

ప్రతి సమస్యను పరిష్కరించాలి: కమిషనర్

కడప (ఎర్రముక్కపల్లె), ఆగస్టు 19 : కడప కార్పొరేషన్ పరిధిలో ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కమిషనర్ వైఓ నందన్ తెలిపారు. సోమవారం కడప కార్పొరేషన్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు పరిశీలించి సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని అన్నారు. అలాగే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన సమయంలోపు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమస్య త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనరు వైఓ నందన్

అస్తవ్యస్తంగా ట్రాఫిక్..!

● అవస్థలు పడుతున్న పట్టణ ప్రజలు ● ప్రమాదాల బారిన పడుతున్న ద్విచక్ర వాహనదారులు

బద్వేలు, ఆగస్టు 19: బద్వేలు పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది తప్ప నియంత్రణ కావడంలేదు. పట్టణంలో వాహనాలు విపరీతంగా పెరగడం, నాలుగురోడ్ల కూడలిలో ఉన్న సిగ్నల్ పనిచేయకపోవడంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. నాలుగు వైపుల నుంచి వచ్చే వాహనాలు ఎదురెదురుగా కొన్ని సందర్భాలలో ఢీ కొడుతుండడంతో పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. బద్వేలు పట్టణంలో ద్విచక్రవాహన దారులకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలం లేకపోవడం, ఫుట్‌పాత్‌లను వ్యాపారులు, తోపుడు బండ్లవారు ఆక్రమణచేయడంతో వాహనాలు పెట్టుకునేందుకు స్థలం లేక రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా ఆటోలు నడిపేవారు ప్రయాణికుల కోసం నడిరోడ్డుపైనే ఆటో నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్య జటిలమవుతోంది. పోరుమామిళ్ల రోడ్డు నాలుగురోడ్ల కూడలి నుంచి మండల పరిషత్ కార్యాలయంలో సాయంత్రం 5 గంటలనుంచి గ్రామీణ ప్రాంతాలకు చెందిన కొందరు కూరగాయలు రోడ్డుపైనే పెట్టుకుని వ్యాపారం చేస్తుండడంతో రహదారి దాటేందుకు చాలామంది ఇబ్బంది పడుతున్నారు. అదే సమయంలో హైస్కూల్ కూడా వదలడంతో విద్యార్థులకు రోడ్డును దాటేందుకు చాలా కష్టంగా మారుతోంది. రైతులు తెచ్చిన కూరగాయలను మున్సిపాలిటీ వారు రైతు బజారును ఏర్పాటు చేసి అక్కడ మాత్రమే కూరగాయలు విక్రయించడానికి చర్యలు చేపడితే ట్రాఫిక్ సమస్య కొంతమేర తగ్గుతుంది. దీంతోపాటు నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ చెడిపోయి నెలరోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో ట్రాఫిక్ మరింత జటిలమవుతోంది. సిగ్నల్స్ లేకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా రావడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వెంటనే ట్రాఫిక్ సిగ్నల్స్ వాడుకలోకి తెస్తే సమస్య చాలా వరకు నియంత్రణ అవుతుంది. ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను తొలగించి వాహనదారులకు పార్కింగ్ ఏర్పాటు చేస్తే పట్టణంలో ట్రాఫిక్ సమస్య నియంత్రణ అవుతుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.





రోడ్డుపైనే కూరగాయలు వ్యాపారం చేస్తున్న దృశ్యం, నాలుగురోడ్ల కూడలిలో పని చేయని సిగ్నల్స్

బద్వేలు పట్టణానికి ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ హామీగానే ఉంది. ట్రాఫిక్‌ను నియంత్రించడంలో అధికారులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినవస్తున్నాయి. మరి బద్వేలులో ట్రాఫిక్ సమస్యపై పోలీసులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూద్దాం.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

పట్టణంలో ట్రాఫిక్ సమస్య నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు బద్వేలు అర్బన్ సీఐ రాజగోపాల్ తెలిపారు. నాలుగురోడ్ల కూడలిలో చెడిపోయిన ట్రాఫిక్ సిగ్నల్‌కు సీసీ కెమెరాలు మరమ్మతులు చేసి త్వరలో వినియోగంలోకి తెస్తామన్నారు. తోపుడు బండ్లు, వాహనదారులు, ఆటోవారు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ఆటోవారు నిలపడం, వాహనాలు పార్కింగ్ చేయరాదన్నారు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకోసం బద్వేలు నాలుగురోడ్ల కూడలిలో ఇద్దరు కానిస్టేబుళ్లను నియమించినట్లు తెలిపారు.

ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రొద్దుటూరు టౌన్, ఆగస్టు 19: నిరుద్యోగ యువత ఉపాధి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జింకా అశోక్‌బాబు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి నాగార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాలుగు నెలల ఉపాధి శిక్షణ కార్యక్రమం ఉచితంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ టెక్నీషియన్ కోర్సులకు మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 10వ తరగతి ఆపైన విద్యార్హతలు ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8886297300 నంబరులో సంప్రదించాలని కోరారు.

25న జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు

ప్రొద్దుటూరు టౌన్, ఆగస్టు 19: అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూలు మైదానంలో 25వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటలకు జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహిస్తున్నట్లు బాషా అథ్లెటిక్ ఫౌండేషన్ కార్యదర్శి అహ్మద్‌బాష, జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షుడు వీరకల్యాణ్‌రెడ్డి తెలిపారు. 14, 16 సంవత్సరాలలోపు బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తామన్నారు. అండర్-14 విభాగంలో బాలబాలికలకు ట్రయాట్లాన్-ఎ విభాగంలో 60 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, హైజంప్, బి.విభాగంలో 60 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, బ్యాక్‌త్రో, సి-విభాగంలో 60, 600 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, కిడ్స్ జావెలిన్ త్రో పోటీలు ఉంటాయన్నారు. అండర్-16 విభాగంలో 60, 600 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, జావెలిన్‌త్రో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను సెప్టెంబరు 14, 15 తేదీల్లో రాష్ట్రస్థాయి జూనియర్ చాంపిన్‌షిప్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఇతర వివరాలకు 9949686586 నంబరులో సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి



రిలే నిరాహార దీక్షలు చేస్తున్న దృశ్యం

బద్వేలు, ఆగస్టు 19: సి.కొత్తపల్లెలో ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టి వాటిని కాపాడాలంటూ సోమవారం బద్వేలు తహసీల్దారు కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అన్వేష్, వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి. కొత్తపల్లెలోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని తమ ఆధీనంలో ఉంచుకున్న కబ్జాదారులపై కేసులు నమోదు చేసి ఆ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకున్నారని, వాటిని తొలగించి మహిళలపై దాడిచేసిన వారిని తక్షణమే అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో చంద్రమోహన్‌రెడ్డి, తహసీల్దారు ఉదయభాస్కర్‌కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటరమణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టౌన్ బ్యాంకు అధ్యక్షుడిగా సుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, ఆగస్టు 19 : ప్రొద్దుటూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ అధ్యక్షుడిగా బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక కోనేటి కాల్వ వీధిలోని కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు అధ్యక్ష పదవికోసం ఎన్నికల అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్ష పదవి కోసం కేవలం బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి ఒకరే నామినేషన్ వేశారు.దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. గతంలో వున్న టౌన్ బ్యాంకు అధ్యక్షుడు వెల్లాల కుమార్‌రెడ్డి వ్యక్తిగత కారణాలతో రెండేళ్ల పదవీకాలం పూర్తి కాగానే ఆయన తన పదవికి రాజీనామా చేశారు.దీంతో ఎన్నిక అనివార్యమైంది. తక్కిన మూడేళ్ళు సుబ్బారెడ్డి ఆపదవిలో కొనసాగనున్నారు. ఛైర్మన్‌గా గెలుపొందిన సుబ్బారెడ్డి ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిని టీడీపీ కార్యాలయానికి చేరుకొని ఆయనను కలిశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు వద్దిబాలుడు, తలారిపుల్లయ్య, బద్వేలు శ్రీను, డైరెక్టర్లు గోదిన గంగాధర్, సురేంద్రారెడ్డి పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కాశినాయన ఆగస్టు19:కాశినాయన మండల సర్వసభ్యసమావేశం మంగళవారం ఉదయం 10.30 గంటలకు నర్సాపురంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మైథిలీ తెలిపారు.మండల పరిషత్ సభాభవనంలో నిర్వహించే ఈసమావేశానికి అన్నిశాఖల మండల స్థాయి అధికారులు ఎంపీటీసీలు,సర్పంచ్‌లు ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలని వారు కోరారు.

పన్నుల పెంపు జీవోలను రద్దు చేయండి

జమ్మలమడుగు, ఆగస్టు 19: గత ప్రభుత్వం పన్నుల పెంపు జీవోలను రద్దు చేయాలని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సీపీఐ నాయకులు సమావేశం అయ్యారు. ఈ మేరకు ఆర్‌వో రాంబాబుకు వినతి పత్రం అందించి వారు మాట్లాడారు. గత ప్రభుత్వం జగన్‌మోహన్ రెడ్డి తెచ్చిన పన్నుల పెంపు, నల్లజీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలంలో జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన 2020 మున్సిపల్ చట్టసవరణల జీవోలు 197, 198, 199 ద్వారా ప్రతి ఏటా ఆస్తి పన్నులు పెరిగి ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. వెంటనే ఈ జీవోలను కూటమి ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. చెత్తపన్నుతో సహా అయిదు రకాల పన్నులను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సభ్యులు వెంకటరమణ, కృష్ణ, రాంప్రసాద్, మధు, సుబ్బన్న, చంద్ర, కె.వెంకటరమణ పాల్గొన్నారు.

'మహిళా సమ్మాన్'ను సద్వినియోగం చేసుకోండి

జమ్మలమడుగు, ఆగస్టు 19: జమ్మలమడుగు పాత బస్టాండులో సోమవారం భారత ప్రభుత్వం తపాలా శాఖ ప్రొద్దులూరు పోస్టల్ సూపరింటెండెంట్‌వారి కార్యాలయం, జమ్మలమడుగు తపాలా శాఖ సిబ్బంది సమక్షంలో కళాకారులు పలు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, ఆడపిల్లలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన కొత్త పొదుపు పథకం మహిళా సమ్మాన్ సేవింగ్స్ పథకమన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు మెయిన్‌పోస్టాఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

పంటల బీమా మంజూరు చేయించండి

రాజుపాలెం, ఆగస్టు 19 : గత ఏడాది ఖరీఫ్, రబీ పంటలు సాగు చేసిన రైతన్నలకు వర్షాలు లేక పూర్తిగా నష్టపోయారని పంటల బీమా మంజూరు చేయించాలని సోమవారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి గోపల్లె గ్రామానికి చెందిన రైతుసంఘం నాయకురాలు దుద్యాల పద్మావతి వినతిపత్రం అందించారు. అరకొర వర్షాలకు సాగైన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని గత ప్రభుత్వం పంటల బీమా కల్పిస్తుందని ఆశపడ్డ రైతన్నలకు నిరాశ కలిగిందని ఆమె తెలిపారు. ఈ ఏడాది పంటలు సాగు చేసుకునేందుకు గత ఏడాది కరువు వల్ల చిల్లిగవ్వ కూడా లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆమె కోరారు.

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

బద్వేలుటౌన్, ఆగస్టు 19 : వికలాంగుల సౌకర్యాలు, ఉపాధి ఉద్యోగ అవకాశాలు, రాయితీలు వంటి అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని వికలాంగుల హక్కుల రాష్ట్రఅధ్యక్షుడు ఇండ్ల ఓబులేసు అన్నారు. సోమవారం పట్టణంలోని బద్వేలు ఆర్టీసీ డిపో కార్యాలయంలో వికలాంగుల సౌకర్యాలు, రాయితీపాసులు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలు, రెగ్యులర్‌కు సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకోవాలని ఆర్టీసీ డీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డిపోలో చుట్టూ ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో వికలాంగులకు షాపులను కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగ హక్కుల గౌరవసలహాదారు మురళి, బాలరాజు, రఫి, మునీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామికి రూ.32 వేలు విరాళం

చాపాడు, ఆగస్టు 19: మండలంలోని అల్లాడుపల్లెలోని వీరభద్రస్వామికి సోమవారం పలువురు భక్తులు రూ.32,851లు విరాళంగా ఇచ్చినట్లు ఆ దేవస్థానం ఈవో శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ డబ్బులను అన్నదానం కార్యక్రమానికి ఉపయోగించుకుంటున్నట్లు తెలిపారు. బి.మఠం మండలంలోని ముడుమాళ్ల గ్రామానికి చెందిన చాపాటి వీరయ్య రూ.27,208 ఇచ్చినట్లు చెప్పారు. ఇంకా పలువురు భక్తులు రూ.5,643 ఇచ్చారన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

ప్రొద్దుటూరు ఆగస్టు 19 : ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పారిశుధ్యం మెరుగు పడకపోతే మున్సిపల్ కౌన్సిల్‌ముట్టడిస్తామని సీపీఐ పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు హెచ్చరించారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాఆరోగ్యం పరిరక్షించాలని.. పన్నుపోటు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఇంట్లో మలేరియా, డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు రామయ్య, గోపాలం రామకృష్ణ, చంద్రశేకర్, ఏఐఎస్‌ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

పోరుమామిళ్ల, ఆగస్టు 19 : పోరుమామిళ్ల పోలీసుస్టేషన్‌ను మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ తనిఖీ చేశారు. సోమవారం ఆయన పోరుమామిళ్ల పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసి సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డికి సలహాలు, సూచనలు అందించారు.

పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

పోరుమామిళ్ల, ఆగస్టు 19 : పాఠశాల ఆవరణలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక పోలీసుస్టేసన్ ఆవరణలో విద్యాకమిటీ ఛైర్మన్లు, వైస్‌ఛైర్మన్లుగా ఎన్నికైన సందర్భంగా సమావేశం ర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎటువంటి అసాంఘిక కర్యాకలాపాలకు పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.


సత్ప్రవర్తనతో మెలగాలి

పోరుమామిళ్ల, ఆగస్టు 19 :రౌడీషీటర్లు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్ఐ ఆర్‌వీ కొండారెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో రౌడీషీటర్లు పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారిని సమావేశం నిర్వహించి వారి ప్రస్తుత జీవనశైలిపై ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ మీ అందరిపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతిభద్రతల విషయంలో సహకరించాలన్నారు.

విద్యుదాఘాతంతో కోనరాజుపల్లెవాసి మృతి

అట్లూరు, ఆగస్టు 19 : జీవనోపాధి కోసం కర్ణాటక వెళ్లిన మండలంలోని కోనరాజుపల్లెకి చెందిన ఓ యువకుడు విద్యుదాఘాతానికి గురై శనివారం మృతి చెందాడు. మృతుడి బంధువుల కథనం మేరకు గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన లక్ష్మీదేవి నరసయ్య దంపతుల కుమారుడు నవీన్ (22) కోలార్ జిల్లా చాంద్కల్ గ్రామంలో ఓ ప్రైవేటు కాంట్రాక్టరు వద్ద పైప్‌లైన్ పనులు చేస్తుంటాడు. శనివారం సాయంత్రం పని ముగిసిన తర్వాత, తాను నివాసముంటున్న గదికి వెళ్లి స్నానం చేసేందుకు వెళుతూ విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. దీంతో అక్కడే పోస్టుమార్టం నిర్వహించి ఆదివారం రాత్రి మృతదేహాన్ని కోనరాజు పల్లెకు తీసుకు వచ్చారు. మృతుడి కుటుంబాన్ని అట్లూరు మండల టీడీపీ నాయకులు ఎం.సూర్య నారాయణరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి పరామర్శించారు.

ఘనంగా సంతోషిమాత ఆలయ ద్వితీయ వార్షికోత్సవం



ఎర్రగుంట్ల, ఆగస్టు 19: పెన్నానది తీరాన వెలసిన సంతోషిమాత ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సోమ వారం ఘనంగా నిర్వహించారు. శ్రావణపౌర్ణమి, సంతోషిమాత పుట్టిన రోజు సందర్భంగా తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ సంప్రోక్షణ, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అమ్మ వారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్మాణ నిర్వాహకులు చాగంటి ప్రసాద్‌శర్మపార్వతి అమ్మవారికి అలంకరించిన చీరెలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

మేకలు, వ్యక్తి అదృశ్యం



రాముడు

ఖాజీపేట, ఆగస్టు 19: మండల పరిధిలోని కూనవారిపల్లె పంచాయతీ సీతానగరానికి చెందిన గొడ్లవీటి రాముడు(42) అనే వ్యక్తి సోమవారం ఉదయం మేకలను తోలుకుని కన్నెలవాగు చెరువు ప్రాంతానికి వెళ్లాడు. కానీ సాయంత్రం వరకు అతను తోలుకుని వెళ్లిన దాదాపు 30 మేకలు, ఆ వ్యక్తి తిరిగి రాలేదు. దీంతో అతని భార్య గ్రామస్థులకు తెలుపగా అందరూ కలిసి వెతకడం ప్రారంభించారు. గ్రామస్థులు ఐదు భాగాలుగా విడిపోయి చెరువు అంతా పరిశీలించారు. కాగా దారి తప్పి భయంతో చెట్టు మీద కూర్చున్న అతనిని గ్రామస్థులు రాత్రి 11:30 గంటల ప్రాంతంలో గుర్తించి గ్రామానికి తీసుకువచ్చారు.

విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

బద్వేలు, ఆగస్టు 19: విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేసి 2022 పీఆర్‌సీ అరియర్స్ ఇవ్వాలని కార్మికుల స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 5వ తేదిన జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గోడపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డివిజన్ కార్యదర్శి కొండయ్య, యూఈఈయూ జిల్లా నాయకులు ప్రసాద్, సుబ్బారావు, సురేష్, బద్వేలు సబ్ డివిజన్ నాయకులు ప్రవీణ్, జి.వి.సురేష్, ఆదినారాయణ, విద్యుత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఉక్కు పరిశ్రమను నిర్మించాలి


బద్వేలు రూరల్, ఆగస్టు 19 :రాయలసీమ ప్రాంతం కరువు, వలసలు రైతుల ఆత్మహత్యలు నివారించాలంటే జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపించడమే మార్గమని పీఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనరు కన్నెలూరు శంకర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉక్కుపరిశ్రమ స్థాపించాలని కోరుతూ సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో చంద్రమోహన్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనరు నాగేంద్రబాబు, మనోజ్, వంశీ, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపునకు స్పందన

బద్వేలు రూరల్, ఆగస్టు 19 : మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కుమ్మరికొట్టాల ఎస్టీ కాలనీలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు కాలనీవాసులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందించి ఆరోగ్యంపై సలహాలు, సూచనలు అందజేశారు.అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటరు సురేంద్రనగర్ మెడికల్ ఆఫీసరు డాక్టర్ శ్రీనివాసులు, తొట్టిగారిపల్లె మెడికల్ ఆఫీసరు వినయ కుమార్, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు, లీగల్ వలంటీర్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, సిబ్బంది పాల్గొన్నారు.

గోపవరం..: మండలంలోని చిన్నగోపవరంలో మండల లీగల్ సర్వీస్ కమిటి కోర్టు భవనం ఆధ్వర్యంలో ప్రైమరీ హెల్త్ సెంటరును సోమవారం నిర్వహించారు. చిన్నగోపవరం మెడికల్ ఆఫీసరు డాక్టర్ మురళీక్రిష్ణ, ఆశా వర్కర్లు, నర్సులు ఎస్టీ కాలనీ, చిన్న గోపవరంలో ఎ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.

మంత్రిని కలిసిన రైతు సంఘం నాయకుడు



మైదుకూరు రూరల్, ఆగస్టు 19 : విజయవాడ టీడీపీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడిని మైదుకూరు టీడీపీ నాయకుడు, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు ధనపాల జగన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు,24 వార్డు ఇన్‌చార్జ్ కుశెట్టి వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ స్థితిగతుల గురించి మాట్లాడారు.

పారిశుధ్యంపై అప్రమత్తమైన అధికారులు



రాజుపాలెం గ్రామంలో నిల్వ ఉన్న మురుగుపై బ్లీచింగ్ చల్లుతున్న వైద్యసిబ్బంది

బి.కోడూరు, ఆగస్టు 19 : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వైద్యాధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో పడకేసిన పారిశుధ్యం అనే కథనం వెలువడింది. దీనిపై స్పందించిన వైద్యాధికారులు వినీత్‌కుమార్‌రాజు, మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి తమ సిబ్బందితో మురుగు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ పౌడరు చల్లించారు. ప్రజలకు దోమకాటు వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. అలాగే దోమతెరలు వాడాలని, వేపాకు పొగ వేసుకోవాలన్నారు. విరేచనాలు, వాంతులు అయిన వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలని ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, తొట్లు, కొబ్బరిచిప్పలు లేకుండా చూసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లలితాదేవికి ఘనంగా కుంకుమార్చన



ప్రొద్దుటూరు టౌన్, ఆగస్టు 19: పాత మార్కెట్‌లోని లలితాదేవి, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున లలితాదేవికి, రతనాల వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం మహిళలు సామూహికంగా పసుపు, కుంకుమ, పూలు, పండ్లతో అమ్మవారిని అర్చించి మంగళహారతులు ఇచ్చారు. సామూహికంగా లలిత సహస్రనామ పారాయణం చేశారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

రాఖీ అన్నది సమాజ ఐకమత్యం కోసమే

జమ్మలమడుగు, ఆగస్టు 19: జమ్మలమడుగు సరస్వతి విద్యామందిరంలో సోమవారం సాయంత్రం పాఠశాల కమిటీ వారు రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని సమావేశం జరిగింది. ఈ సమావేశం విద్యామందిరంలో ఆర్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి ఉత్సవాన్ని నిర్వహించారు. సమావేశంలో ముఖ్య వక్తలుగా మేడికుర్తి ఆదినారాయణ రాఖీపౌర్ణమి విశిష్టతను తెలియజేశారు. రాఖీ అనునది కేవలం అన్నా చెల్లెళ్ల అనుబంధమేకాకుండా సమాజ ఐకమత్యం కోసం ఉంటుందని తెలియజేశారు.హెడ్మాస్టర్ భాస్కర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, యోగీంద్రపాల్గొన్నారు.

ప్రొద్దుటూరు..: విశ్వసోదర సౌభ్రాతృత్వానికి ప్రతీక రాఖీ పౌర్ణమి అని రాఖీ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి బ్రహ్మకుమారీలు రాఖీ కట్టారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిసి స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఓం శాంతి భవన్ నిర్వాహకురాలు బీకే శాంతి తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులుకు బ్రహ్మకుమారీలు స్వర్ణక్క, మల్లిక రాఖీ కట్టారు. సోమవారం పోరుమామిళ్లలో రాఖీ పౌర్ణమి సందర్భంగా వారు ఆయనకు రాఖీ కట్టారు.



జమ్మలమడుగులో రాఖీ కడుతున్న దృశ్యం



ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు